ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ ఐ కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

బుధవారం 15 ఏప్రిల్ 2026
సంపుటి: 28 సంచిక: 22
Wednesday 15 April 2026
Vol.No 28 Issue No .22
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు


- చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం,
- దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి




న్యూఢిల్లీ,ఏప్రిల్14 : రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. మిగతా2లో..

## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

- దేశ నిర్మాణాంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి



న్యూఢిల్లీ,ఏప్రిల్14 : డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, మిగతా2లో..

## నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

- అల్లర్లకు పాల్పడ్డ 300 మంది కార్మికుల అరెస్టు
- యూపి కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ వెల్లడి



లక్నో,ఏప్రిల్14 : నోయిడాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడిన 300 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. వేతనాల పెంపు, 8 గంటల పని కోసం సోమవారం కార్మికులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. నోయిడాలోని ఫేజ్-2, సెక్టార్ 60, సెక్టార్ 62, సెక్టార్ 84 సహా పలు ప్రాంతాల్లో కార్మికులు ఆందోళనకు దిగారు. పలు మిగతా2లో..

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

- రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం
- రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



ఖమ్మం,ఏప్రిల్14 :దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. మిగతా2లో..

## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్



ఖమ్మం,ఏప్రిల్14 : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని మిగతా2లో..

# ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం

- దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు
- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్14 :దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి మిగతా2లో..



## మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

- మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి
- డీ లిమిటేషన్‌పై విస్తృత చర్చ జరపాలి
- ప్రధాని మోడీకి సిఎం రేవంత్ బహిరంగ లేఖ



మిగతా2లో..

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

- కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక
- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్



మిగతా2లో..

# గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోంది

- అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



హైదరాబాద్,ఏప్రిల్14: బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి మిగతా2లో..

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



సిద్దిపేట,ఏప్రిల్14 : ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు మిగతా2లో..

## సమ్మె యోచన విరమించండి



- మా తలుపులు తెరిచే ఉన్నాయి
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

హైదరాబాద్,ఏప్రిల్14 : ఆర్టీసీ పరిరక్షణ - ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె మిగతా2లో..

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

- లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా
- ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,ఏప్రిల్14 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మిగతా2లో..

## ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

- గణపతి, సంతోష్,రత్నాబాయి, వార్త శేఖర్
- తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్14 : తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియాస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం మిగతా2లో..

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

- ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర,
- ప్రారంభించిన మంత్రి లోకేశ్



అమరావతి,ఏప్రిల్14 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి మిగతా2లో..

# క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

- తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం
- భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు



అమరావతి,ఏప్రిల్14 : రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ మిగతా2లో..

## ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలను పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే.మరోవైపు సోమవారం కాంకెర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్‌ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు. మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్టుమార్టం పూర్తయింది. మంగళవారం సాయంత్రం ఆ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారిలో స్ఫూర్తి నింపారు. శారీరక వైకల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యాశాఖ మరిన్ని సాహసోపేతమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ బృందం నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు దివ్యాంగులకు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు వెళ్తున్న విద్యార్థుల బృందానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏకాభిప్రాయం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంట్ సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

## అంబేడ్కర్‌కు మోదీ నివాళులు

కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సీఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్రాల ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేద్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయన్ని గుర్తు చేసుకుంటున్నారు

## నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

వాహనాలను తగులబెట్టి.. భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వారు. జాతీయ రహదారి -9 సహా పలు రోడ్లను దిగ్బంధించారు. దీంతో నోయిడా- ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తింది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు సైతం ప్రయోగించారు. అయితే, కార్మికుల హింసాత్మక ఘటనలపై ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ స్పందించారు. దాడిని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హింసగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఇటీవల నోయిడా, మీరట్‌లలో నలుగురు అనుమానితులు అరెస్టయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. నిన్నటి దాడికి పాకిస్థాన్‌తో సంబంధం ఉండేవుంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. అస్థిరతను సృష్టించే ఉద్దేశంతోనే ఈ ఘటన జరిగి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి రాజ్‌భర్ చెప్పారు. రాష్ట్రంలో అస్థిరతను సృష్టించేందుకు దేశ వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. ముజఫర్‌నగర్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కార్యక్రమానికి అంతరాయం కలిగించే కుట్రలో భాగంగానే ఈ అల్లర్లు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కార్మికులు ప్రశాంతంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు, తప్పుడు సమాచారానికి ప్రభావితం కాకూడదని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు వినేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నోయిడాకు చేరుకుని కార్మికులతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి రాజ్ భర్ తెలిపారు.

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

పాట్నా,ఏప్రిల్14 :బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహ కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహ వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహ కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం

అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళు తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోంది

ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఏపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టి÷ చేయడానికి కీలక వేదికలుగా నిలవనున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించుకునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించనున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం గర్వకారణమని సీఎం అన్నారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

హైదరాబాద్,ఏప్రిల్14 : మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుంది. తక్షణమే ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి. పెంచాలనుకుంటున్న 272 లోక్‌సభ సీట్లలో 50 శాతం అంటే..136 ప్రొరేటా(జనాభా ప్రాతిపదికన), మిగిలిన 50శాతం (136 సీట్లు) రాష్ట్రాల స్థూల ఆర్థికవృద్ధి రేటు ఆధారంగా పునర్విభజన చేయాలని రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయకూడదని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ తన లేఖలో మహిళా రిజర్వేషన్లకు దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా అసెంబ్లీ స్థానాల్లో మహిళా కోటాను తక్షణమే అమలు చేస్తే, దేశమంతా స్వాగతిస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆందోళనలు వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేపడితే.. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రక్రియ తాత్కాలికంగా కొన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా బీజేపీకి లాభం చేకూర్చవచ్చని.. కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు. పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. లోక్‌సభ డీలిమిటేషన్ విషయంలో కేవలం జనాభా నిష్పత్తి ఆధారిత విధానాన్ని కాకుండా.. ఇతర ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను గౌరవిస్తూ జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని మోడీని కోరారు.

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేద్కర్ కృషి

జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతు న్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేద్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేద్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేద్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేద్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

## సమ్మె యోచన విరమించండి

నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళు న్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# సంపాదకీయం

## యుద్ధోన్మాద మత్తు దిగితేనే....ప్రపంచశాంతి!

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హార్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హార్మూజ్ లో నౌకల
రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హొర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

## ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన కలెక్టర్ దివాకర్ టిఎస్



ములుగు ఏప్రిల్ 14;విజన్ ఆంధ్ర ప్రతినిధిమంగళవారం: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద గల ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం బస్ స్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

## రహదారి భద్రత ప్రతిజ్ఞ చేపించిన కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు ఏప్రిల్ 14విజన్ ఆంధ్ర ప్రతినిధి.అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమశీ అర్రైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. రహదారి భద్రతా ప్రతిజ్ఞ నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం చుట్టూ కంచే వేసి కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించింది: మాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో :డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ శ్రేణులతో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ

నవభారత రాజ్యాంగ నిర్మాత,అంబేద్కర్ అణగారిన వర్గాల హక్కుల కోసం,ఆధునిక భారత దేశం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆర్థికవేత్త,రాజకీయవేత్త,భాత రత్ననీ కొనియాడారు. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 3వల్ల చిన్న రాష్ట్రాల మార్గమం సుగమం అయిందని నిరంజన్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ గారి పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్ర వివక్షత చూపిందని, చట్టసభలకు ఆయన ఎన్నిక కాకుండా అనునిత్యం అడ్డుపడిందని కాంగ్రెస్ నీ నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. భారతరత్న ప్రకటించకుండా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేసిందని చివరాఖరుకు వి.పి.సింగ్ ప్రభుత్వం అంబేద్కర్ భారతరత్న ప్రకటించి గౌరవించిందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గట్టు యాదవ్ బి.లక్ష్మయ్య,వాకిటి శ్రీధర్ , పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్,గంధం. బాలపీరు,గంధం.పరంజ్యోతి, కౌన్సిలర్.మురళీ సాగర్,ఉంగ్లం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,గులాం ఖాదర్ ఖాన్, జాత్రు నాయక్,జోహెబ్ హుస్సేన్,ఇమ్రాన్, స్టార్.రహీమ్,అసద్, చిట్యాల.రాము, హారీఫ్,పానుగంటి.సురేష్,మంద.రాము,కవితా నాయక్,మహేశ్వర్ రెడ్డి,ముద్దుసార్,అలీమ్,జె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్తు ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో: వనపర్తి జిల్లా కేంద్రంలో గత 7రోజులుగా దీక్ష చేస్తున్న విద్యుత్తు కార్మికులకు మంగళవారం దీక్ష శిబిరానికి వెళ్లి సంఘీభావం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సంఘీభావం తెలిపారు ఆయన మాట్లాడుతూ గతంలో కె.సి.ఆర్ ఉద్యోగులను విద్యుత్తు శాఖలో పూర్తిస్థాయిలో విలీనం చేశారని కానీ నేటికి కాంగ్రెస్ ప్రభుత్వం వారి ముఖ్యమైన కోర్కెలు తీర్చకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలలో దీక్షా శిబిరాలను సందర్శించి చాయ్ తాగినంత సమయములో మీ సమస్యలు పరిష్కరిస్తానని మోసం చేసి ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విడిపోయారనీన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా సమస్యల పరిష్కారం కోసం తోడుగా ఉంటుందని నిరంజన్ రెడ్డి హామీ విద్యుత్ కార్మికులకు హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, పరంజ్యోతి, అశోక్ రాము తదితరులు ఉన్నారు.

## మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



మల్కాజిగిరి, ఏప్రిల్ 14, (విజన్ ఆంధ్ర) :దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమనిమల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం అడ్మిన్ డీసీపీ ఇందిర అన్నారు. మంగళవారం కమిషనరేట్ కార్యాలయం లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పురస్కరించుకునిఆయన చిత్రపటానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దళిత, బడుగు, బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలను ఆమె స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి


### ఆశయాల అమలే నిజమైన ఘన నివాళి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు ఏప్రిల్ 14విజన్ ఆంధ్ర ప్రతినిధిమంగళవారం: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బస్ స్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ఘటించి, జ్యోతి ప్రజ్వనలతో ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని, అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతకు శాశ్వత ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్య మాత్రమే సామాజిక మార్పు సాధ్యం చేస్తుందని, అన్ని వర్గాల ప్రజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలిని మనస్వినికి ఘన సత్కారం

ములుగు ఏప్రిల్ 14:విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు మండలం లోని ఇంచెర్ల గ్రామానికి చెందిన బాలిని యుగంధర్ రమ్య దంపతుల కుమార్తె పద్మశాలి ముద్దుబిడ్డ బాలిని యశస్విని ఇంటర్మీడియట్ పరీక్షల్లో 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా (పోపా ) పద్మశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి వారు మాట్లాడుతూ సిఓఇ మడికొండ సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న బలిని మనస్విని ప్రైవేట్ కళాశాల దీటుగా చదివి 990 మార్కులు సాధించినది. పద్మశాలి సమాజానికి చెందిన విద్యార్థులు విద్యలో మరింత ముందుకు వెళ్లి అత్యుత్తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు.



## ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు విద్యార్థులను అభినందించిన: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో :ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో వనపర్తి పట్టణంలోని వివిధ విద్యాసంస్థలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అయన స్వగృహంలో సన్మానించారు.రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి వనపర్తి జిల్లా ను రాష్ట్రస్థాయిలో నిలిపారాని విద్యార్థులను అభినంంచారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు, అధ్యాపకులు అందించిన ప్రోత్సాహమే విజయాలకు కారణమన్నారు. కార్యక్రమంలో గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్, ప్రేమనాథ్ రెడ్డి,సూర్యవంశం గిరి,హేమంత్ ముదిరాజ్ భాగ్యరాజు,ఇమ్రాన్,సయ్యద్ జమీల్, చిట్యాల రాము,అస్లం, అలీమ్, శివ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ , వంశీ,ముదసార్, రాహుల్,తోట శీను, ముని కుమార్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షలలో పెబ్బేర్ మాస్టర్ మైండ్ విద్యార్థుల హవా

పెబ్బేరు విజన్ ఆంధ్ర రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షలలో పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ విద్యార్థులు జయభేరి మోగించారు .అత్యంత ప్రతిష్టాత్మకమైన అభ్యాస్ అకాడమీ వారు ప్రతి ఏటా నిర్వహించే రామానుజన్ మ్యాథ్స్ మహోత్సవ్ ,రామన్ సైన్స్ మహోత్సవ ,బోస్ మెడికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ,ఠాగూర్ ఇంగ్లీష్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ,కల్పనా చావ్లా క్రియేటివ్ మైండ్స్ ప్రాజెక్ట్ వర్క్ ,కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్, మరియు ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్ లలో రాష్ట్రస్థాయిలో ఒకటవ ,రెండవ, మూడవ ర్యాంకులను పాఠశాల విద్యార్థులు సాధించారు. విద్యార్థులను ఈనెల 14న హైదరాబాదులోని భారతీయ విద్యా భవన్ లో నిర్వహించిన 12వ అభ్యాస ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎస్ ఐ వై ఆర్ కృష్ణా రావు ,కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.వి గురువారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులను అవార్డులతో సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ డైరెక్టర్ ఈ.రంగారెడ్డి మరియు కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి గార్లను,“ బెస్ట్ ఒలంపియాడ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు“తో సత్కరించారు .పాఠశాల కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి గారు మాట్లాడుతూ టాపర్లను తయారు చేసే విజయ వేదిక మాస్టర్ మైండ్స్ ని, ఘన విజయానికి కారణమైన పాఠశాల ఉపాధ్యాయ బృందాని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



## వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులు

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పరిశీలన

మునుగోడు ఏప్రిల్ 14(విజన్ఆంధ్ర న్యూస్)మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని మాజీ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మంగళవారం రోజున సందర్శించారు,ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు,రైతులు ఎండాకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ఎన్నో రోజులు అవుతున్నప్పటికీ అధికారులు తూకం వేయడంలో ఆలస్యం చేస్తున్నారని, నాణ్యత (మాయిశ్చర్) పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, తూకం ప్రక్రియ సక్రమంగా జరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు,ఈ విషయంపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే వేసవి కాలంలో కొనుగోలు కేంద్రాలు సమయానికి ప్రారంభం కాకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేసి తూకం

ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు, రైతులు కూడా ధాన్యాన్ని సరిగ్గా ఎండబెట్టి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు,రైతు సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తమ వంతు కృషి కొనసాగిస్తామని రైతులు ఎవరు అధైర్య పడవద్దని అండగా ఉంటామని తెలిపారు.

విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక | బుధవారం 15-04-2026


# పీసీసీ చీఫ్ ను కలిసిన మున్నూరు కాపు ప్రతినిధులు



నిజామాబాద్ ఏప్రిల్14:( విజన్ ఆంధ్ర)కోటగల్లి మున్నూరు కాపు సంఘం మైసమ్మ వీధి తర్ప నూతన కమిటీ రాష్ట్ర పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.తమ సంఘం నూతన భవన నిర్మాణానికి ఎం.ఎల్.సి ఫండ్ కింద నిధులు కేటాయించాలని కోరారు.ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి కుల సంఘాల అభివృద్ధికి తమ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తప్పకుండా నిధులు కేటాయిస్తానని ఆయన చెప్పారు.పిసిసిని కలిసిన వారిలో సంఘం అధ్యక్షులు వరాల రాజేందర్,ప్రధాన కార్యదర్శి అంగిరేకుల సాయిలు,కోశాధికారి ఆకుల నరేష్,సంయుక్త కార్యదర్శి సల్ల నవీన్ కుమార్,ముఖ్య సలహాదారులు బండారు గంగాధర్.కార్యవర్గసభ్యులు ఏనుగు విజయ్ కుమార్,నీలం ప్రవీణ్,పబ్బు భూమేష్,మూచుకూర్ అజయ్ కుమార్ తో పాటు సంఘ సభ్యులు మెదుదుల భాను తదితరులు పాల్గొన్నారు.నూతన కమిటీ ఎన్నిక2026-2028 సంవత్సరానికి గాను కోటగల్లి మున్నూరు కాపు సంఘం మైసమ్మ వీధి తర్ప నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా - వరాల రాజేందర్ (రాజు)ప్రధాన కార్యదర్శి - అంగిరేకుల సాయిలు కోశాధికారి - ఆకుల నరేష్ ఉపాధ్యక్షులు - కొడిగెల భూపతి సంయుక్త కార్యదర్శి - సల్ల నవీన్ కుమార్ కార్యవర్గ సభ్యులుగా :-పబ్బు భూమేష్,సందానాల సాయిలు, ఏనుగుల విజయ్, మూచుకూర్ అజయ్ కుమార్ ,నీలం ప్రవీణ్, ఆకుల సత్యం కట్టెకోల ముఖ్య సలహాదారులుగా :-బక్కశెట్టి పోషమల్లు బండారి గంగాధర్ సోమినేని రాజన్న

# గ్రామీణ యువతలో నైపుణ్యాభివృద్ధికి ఉచిత శిక్షణలు అభినందనీయం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

## కురుమిద్దలో శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవం




ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) : యాచారం మండలం కురుమిద్ద గ్రామంలోని యంబి కర్మెల్ ప్రార్థనా మందిరంలో గత మూడు సంవత్సరాలుగా యువతీ యువకులకు ఉచితంగా అందిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంతో మంగళవారం సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్ రెడ్డి రంగారెడ్డి శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, ఈ శిక్షణతో యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు కావాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. శిక్షణ పొందిన యువత తమ జీవితాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఉచిత కంప్యూటర్ శిక్షణలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని సూచించారు. అనంతరం చర్చి పాస్టర్, సంఘస్తులను ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, ఏసిపి కేవీపీ రాజు, సీనియర్ పాస్టర్ రెవరెండ్ జి.డేవిడ్ రాజ్, పాస్టర్ కె.దినాకర్, పాస్టర్ కె.రవీందర్, మాజీ ఉపసర్పంచ్ గోపాలి జోసెఫ్, సంఘం సీనియర్ సభ్యులు కల్లేపల్లి సోమలింగం, పి.పౌలు, జి.లక్ష్మయ్య, జి.రవికుమార్, ఎం.రామచంద్రి, కె.మహేందర్, కె. జాన్, బి.శ్యామ్, పి. రమేష్, టి.కిరణ్, జి.దేవదాస్, జి.కిరణ్, జి.మహేందర్, పి.గణేష్, పి.రవేష్, ఎం.మహేందర్, కె.లాజర్, కె.కృష్ణ, గ్రామ పాలకవర్గ సభ్యులు, సంఘస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జెన్ డైమండ్ నూతనం స్టోర్ ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ వ్యాప్తంగా 450కి పైగా స్టోర్లతో కార్యకలాపాలను నిర్వహిస్తున్న, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ అయిన జెన్ డైమండ్ హైదరాబాద్‌లోని లేక్ షోర్ మాల్‌లో తమ కొత్త స్టోర్‌ను ప్రారంభించినట్లు జెన్ డైమండ్ మేనేజింగ్ డైరెక్టర్ నీల్ సోనావాలా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గతేడాది జెన్నిఫర్ లోపెజ్‌ను తమ బ్రాండ్ అంబాసడర్‌గా ప్రకటించినట్లు తెలిపారు. వినియోగదారులకు 'ట్రేడ్ యువర్ ఓల్డ్ గోల్డ్'ఆఫర్ ద్వారా అదనపు ప్రయోజనాలను కూడా అందిస్తుందని తెలిపారు. ఈ ఆఫర్ కింద, వినియోగదారులు తమ పాత బంగారానికి అప్పటి మార్కెట్ విలువతో పాటు గ్రాముకు అదనంగా రూ. 2,400 పొందుతారని చెప్పారు. తద్వారా వారు తమ వద్ద ఉన్న బంగారాన్ని సరికొత్త, అర్థవంతమైన ఆభరణాలుగా మార్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అసాధారణమైన నాణ్యత గల సహజ వజ్రాల ఆభరణాలను రూపొందించడంలో తమ నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన జెన్ డైమండ్, శాశ్వతమైన కళాత్మకతను సమకాలీన సౌందర్యంతో సజావుగా మిళితం చేస్తుందని అన్నారు.

# దేశం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 14,(విజన్ ఆంధ్రా); భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పంచశీల జెండాను ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, శ్రీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి ఈ ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

## ట్రాఫిక్ నియమాలపై అవగాహనతోనే ప్రాణ రక్షణ

## డీజీపీ శివధర్ రెడ్డి



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 14,(విజన్ ఆంధ్రా);నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలలతో కలిసి పాల్గొన్నారు. డీజీపీకి గుస్సాడీ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని హెచ్చరించారు. రాష్ట్రంలో అధిక శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లనే జరుగుతున్నాయని, ఇది ఆందోళనకరమని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, అవగాహన పెంపొందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజా పాలన 'ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో అన్ని గ్రామాల్లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. వారోత్సవాలకే పరిమితం కాకుండా ఎల్లప్పుడూ రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు.ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గ్రామస్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవడమే కాకుండా, ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జీవితం అమూల్యమని దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సురక్షితంగా ఇళ్లకు చేరుకోవడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి డీజీపీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, ఎంవిఐ మహేందర్, సర్పంచ్ వనజ, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో జాతీయ రహదారిపై వి.ఐ.డి.ఎస్ ను ప్రారంభించిన రాష్ట్ర డిజిపిప్రమాదాలు నివారించాలి

## - ప్రాణాలను రక్షించాలి

## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి పాటించాలి



నిజామాబాద్, ఏప్రిల్ 14:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గల 44వ జాతీయ రహదారి గల చంద్రాయన్ పల్లి గ్రామం వద్ద వి.ఐ.డి.ఎస్ (వీడియో సంఘటన గుర్తింపు వ్యవస్థ)ను తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి, ఐపిఎస్. మంగళవారం భప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తూచా తప్పకుండా పాటించాలని, హెల్మెట్లు తప్పనిసరి ధరించాలని, పిల్లలు కూడా హెల్మెట్ ఏర్పాటు చేసి ప్రయాణించాలని సూచించారు. అలగే జాతీయ రహదారిపై డిఫెన్స్ డ్రైవింగ్ తప్పకుండా పాటించాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు సూచనలు పాటిస్తూ ప్రయాణం చేయాలని, వాహనానికి వాహనానికి డిస్టెన్స్ ఉంచాలని, వాహనం వేగంగా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మనపై ఆధారపడ్డ వారు కి కన్నీరు మిగిల్చ రాదని సీటు బెల్టు తప్పనిసరి ధరించాలని అన్నారు. ఈ రోడ్డు నిబంధనలు వాహన దారు లంతా ఇతరులకు కూడా అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. తదుపరి గ్రామ ప్రజలతో "అరేవ్ - అలైవ్" అనే అవగాహన కార్యక్రమానికి సంబంధించి వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం వి.ఐ.డి.ఎస్ (వీడియో సంఘటన గుర్తింపు వ్యవస్థకు) సంబంధించిన ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను ప్రారంభించడం జరిగింది. ఇది మానవ ప్రమేయం లేకుండా ట్రాఫిక్‌ను నిరంతరం పర్యవేక్షించడానికి, ఎ ఐ విశ్లేషణలతో కూడిన హై-డెఫినిషన్ నిఘా కెమెరాలను ఉపయోగిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపిఎస్ అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి , నిజామాబాదు ఇన్చార్జి ఏసిపి రాజా వెంకటరెడ్డి, ఆర్మూర్ ఏసిపి వెంకటరెడ్డి , డిచ్పల్లి సిఐ కె వినోద్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ , ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వినోద్ , డిచ్పల్లి ఎస్సై ఆరీఫ్ , ఇందల్ వాయి ఎస్ఐ జి.సందీప్ , ఈ -దార్ మేనేజర్ వర్మ, ప్రాజెక్ట్ మేనేజర్ వంశీధర్ , టోల్ ప్లాజా మేనేజర్ వీరబాలు , గ్రామ సర్పంచ్ రఘు, మాజీ సర్పంచ్ పాశం కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి:రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

## తోమాలపల్లి గ్రామ యువతకు క్రికెట్ కిట్ పంపిణీ



పెబ్బేరు విజన్ ఆంధ్ర :గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో తోమాలపల్లి గ్రామ యువకులకు క్రికెట్ కిట్ ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, గ్రామీణ స్థాయిలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. యువత సమయాన్ని వృథా చేయకుండా క్రీడల్లో నైపుణ్యం సాధించి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు జమ్ములమ్మ, పర్వీన్ షకీల్, తాటికొండ కృష్ణ, భాగ్యలక్ష్మి శివ,తోమాలపల్లి గ్రామ సర్పంచ్ జి. అశోక్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు తిరుపతయ్య, రంజిత్ కుమార్, వినయ్, రంగన్న యాదవ్,సతీష్, శ్రీను, గంగన్న నాయుడు, మాధవ్. సతీషఅంజి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావుసావిత్రిబాయి పూలే విగ్రహాల పునఃస్థాపనకు ప్రజా సంఘాల డిమాండ్

చిన్నకోడూర్, ఏప్రిల్ 14 (మంగళవారం):చిన్నకోడూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలు ధ్వంసమైన ఘటనపై ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గ్రామపంచాయతీ నిర్లక్ష్యంపై మండిపడుతూ, వెంటనే కొత్త విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాయి. 2024 మార్చి 12న గ్రామపంచాయతీ ట్రాక్టర్ చెత్త సేకరణ సమయంలో పూలే దంపతుల గద్దెను ఢీకొనడంతో రెండు విగ్రహాలు ధ్వంసమైనట్లు తెలిపారు. ఆ సమయంలో కేసు నమోదు చేయకుండా, రెండు నెలల్లో విగ్రహాలను పునరుద్ధరిస్తామని గ్రామపంచాయతీ హామీ ఇవ్వడంతో ప్రజలు ఆందోళనలు విరమించుకున్నారని పేర్కొన్నారు.అయితే, రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ విగ్రహాలను ఏర్పాటు చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామపంచాయతీకి ప్రజా సంఘాలు మెమోరండం సమర్పించాయి.గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ధ్వంసమైన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను తక్షణమే యథావిధిగా పునఃస్థాపించాలన్నారు. లేనిపక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డీపీవో తదితర ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పిన్నింటి అబ్బిరెడ్డి, బబ్బురు బాలకృష్ణ బబ్బురు గణేష్, బబ్బురు కనకయ్య, వకీల్ యాదగిరి, బాలయ్య, రమేష్, ఎలుక నవీన్, పిట్ల ప్రేమ్ చంద్, నందు, పిట్ల బాబు, పిట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)క్రీడలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకే కాక అందరిలో స్నేహ సంబంధాలను పెంపొందించడానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఎస్జిటియు (సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్) జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు గద్వాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన టిపిఎల్ (టీచర్స్ ప్రీమియం లీగ్) క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు మంగళవారం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మొదటిసారి ఈ క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, తాము నేర్చుకున్న క్రీడా నైపుణ్యాలను తమ పాఠశాలలోని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. 200 మంది క్రీడాకారులకు 12 టీములుగా క్రికెట్ మ్యాచ్ లను సమర్థవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం క్రికెట్ పోటీల విజేతగా నిలిచిన గట్టు గేమర్స్ జట్టుకు రూ. 20 వేల చెక్కు, రన్నర్స్ గా నిలిచిన గద్వాల గ్లాడియేటర్స్ జట్టుకు రూ.15 వేల చెక్కు తో పాటు పతకాలు, ట్రోఫీలను కలెక్టర్ అందజేశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు కూడా బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిఈవో విజయలక్ష్మి, ఇన్చార్జి డి వై ఎస్ ఓ రామలింగేశ్వర్ గౌడ్, వివిధ మండలాల విద్యాధికారులు, ఇతర అధికారులు, ఎస్జిటియు నేతలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలలో పాల్గొన్న

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా గద్వాల జిల్లా గంజిపేట నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 135 జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891ఏప్రిల్ 14వ తేదీన మౌ సెంట్రుల్ ప్రావిస్సులో (ఉమ్మడి మహారాష్ట్రలో) జన్మించినారు. బ్రిటిష్ ఇండియా ఆయన అసలు పేరు (భీం రావ్ రాంజీ అంబేద్కర్ డా.బాబసాహెబ్ అంబేద్కర్ పిలుచుకుంటాం) ఒక ప్రముఖ భారతీయన్యాయవాదిగా,రాజ్యాంగ భారత రాజ్యాంగ రచనకర్తగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా భారతదేశం యొక్క మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి గా, బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి అయినా భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సమానత్వమే ధ్యేయంగా అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శప్రాయమని తెలిపారు. మన రాజ్యాంగం సృష్టికర్త అయన దేశానికీ చేసిన సేవలను కొనియాడారు ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలని కోరారు. గ్రామ గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ఒక పండగ వాతావరణం నెలకొల్పడం జరిగిందని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నూరైనా అభివృద్ధినీ అడ్డుకోలేరు

## -- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు

## -- బజ్యా తండా సర్పంచ్ హనుమంతరావు



కారేపల్లి ఏప్రిల్ 13 విజన్ ఆంధ్ర రాజకీయ కక్ష సాధింపులో భాగం గానే తనపై తప్పుడు ఆరోపణ లని,ఆరు నూరైన అభివృద్ధిని ఎవరు అడ్డుకోలేరని బజ్యా తండా సర్పంచ్ హనుమంతరావు అన్నారు.గ్రామపంచాయతీకి తాను చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని భజ్యా తండా సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే నిధులతో సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందని,గత పాలకులు ఏ విధంగా నీటిని వినియోగించారో అదే రీతిలో సిసి రోడ్డు నిర్మాణానికి వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని వాడటం జరిగిందే తప్పు! ఎవరి స్వలాభం కోసం స్వప్రయోజనం కోసం ట్యాంకర్ ను బోర్ నీటిని వాడలేదన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటమి జీర్ణించుకోలేకనే,తాను ఎన్ని అభివృద్ధి పనులు చేస్తున్నా,తనను అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారన్నారు.ఎవరెన్ని కుయుక్తులు పన్నినా, అభివృద్ధి విషయంలో మాత్రం తాను రాజీ పడే ప్రసక్తే లేదన్నారు.గ్రామంలో నీటి విషయమై ప్రజావాణిలో చేసిన ఫిర్యాదులో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. నిజా నిజాలు ఏమిటో గ్రామపంచాయతీ ప్రజలకు తెలుసు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య మోహన్ రావు,కాంగ్రెస్ నాయకులు అజ్మీర హేమ్లా నాయక్,నరేన్,కిషోర్,సురేష్,ప్రసాద్ పాల్గొన్నారు.

# జంక్‌ఫుడ్‌పై అవగాహనబి సదస్సు...



చింతకాని, ఏప్రిల్ 14: విజన్ ఆంధ్రమండల పరిధిలోని నాగుల వంచ గ్రామం గడివి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం జంక్‌ఫుడ్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'జంక్‌ఫుడ్ వద్దు ఆరోగ్యం ముద్దు' అని, చిరుధాన్యాలు తినడం పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలని అంగన్వాడీ టీచర్ చంద్రకళ తెలిపారు. పిల్లలు నిత్యం చిప్స్, కుర్‌కురే, కూల్‌డ్రింక్స్ వంటి జంక్‌ఫుడ్‌కు అలవాటు పడితే స్థూలకాయం, రక్తహీనత వంటి సమస్యలు వస్తాయని, వాటికి దూరంగా ఉండి ఇంట్లో తయారుచేసిన రాగులు, జొన్నలు, సజ్జలతో చేసిన ఆహారం, కూరగాయలు, పండ్లు తినాలని తల్లిదండ్రులకు సూచించారు. పౌష్టికాహారమే పిల్లల ఎదుగుదలకు, చదువుకు పునాది అని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ చంద్రకళ, ఆయా నాగమణి, పిల్లల తల్లిదండ్రులు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్' లో భాగంగా ప్రజలకు రహదారి భద్రత పై అవగాహన కల్పించాలి**

**ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి, ప్రమాదాలను నివారించాలి**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. హౌమంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హౌఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి, ప్రమాదాలను నివారించాలి'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వేగ నియంత్రణ, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యానికి చేరుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని అన్నారు.హౌఅదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, డిఎస్పీ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ మాధవి, వైస్ ఛైర్మన్ మధుసూదన్, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మహనీయుల ఉత్సవ కమిటీ ఛైర్మన్ గంధం నాగరాజు, ఇతర ప్రజాప్రతినిధులు,హౌహౌప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు, ప్రజలు, విద్యార్థులు, సామజిక కార్యకర్తలు, కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసిన పోలీసులు

చింతకాని, ఏప్రిల్ 14 విజన్ ఆంధ్రారోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలో తరచు జరిగే రోడ్డు ప్రమాద హాట్‌స్పాట్లను గుర్తించి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు. ఖమ్మం బోనకల్ రహదారిపై వెళ్లే వాహనాల వేగాన్ని నియత్రించేందుకు పందిళ్లపల్లి, రామకిష్టపురం వద్ద ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇటీవల రోడ్లు స్పష్టంగా కనిపించే విధంగా రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించిన ఎస్సై "అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సురక్షితమైన వాహనం నడపడం చాలా ముఖ్యమని అన్నారు. కుటుంబాలు క్షేమంగా ఉండాలని లక్ష్యంతో చేపట్టిన'అరైవ్ అలైవ్' భావనపై దృష్టి పెట్టి ముఖ్యంగా బయటకు వెళ్తున్న తమ భర్తలను, కుమారులను సురక్షితంగా వాహనం నడిపి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పాలని అవగాహన కల్పించడంతో పాటు ఇతర శాఖలతో కలిసి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, గుంతలను పూడ్చడం, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి**

**తోమాలపల్లి గ్రామ యువతకు క్రికెట్ కిట్ పంపిణీ**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ుగ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో తోమాలపల్లి గ్రామ యువకులకు క్రికెట్ కిట్ ను అందజేశారు. ుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, గ్రామీణ స్థాయిలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. యువత సమయాన్ని వృథా చేయకుండా క్రీడల్లో నైపుణ్యం సాధించి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు జమ్ములమ్మ, పర్వీన్ షకీల్, తాటికొండ కృష్ణ, భాగ్యలక్ష్మి శివ,తోమాలపల్లి గ్రామ సర్పంచ్ జి. అశోక్ కుమార్,
వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు తిరుపతయ్య, రంజిత్ కుమార్, వినయ్, రంగన్న యాదవ్,సతీష్, శ్రీను, గంగన్న నాయుడు, మాధవ్. సతీషు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి, ఏప్రిల్ 14,(విజన్ ఆంధ్ర): భారతరత్న డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారంఅంబేద్కర్ జయంతి సందర్భంగా ఆనంద్ బాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఆయధ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,లక్మి కాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బికే శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్, జీఎన్ వీ సతీష్ కుమార్,సంపత్ గౌడ్, వినోద్ యాదవ్,రామచందర్, వైనాల ప్రవీణ్,సత్యమూర్తి, యూసుఫ్ బాయ్, పిట్టల నాగరాజు, పిట్టల సాయి కిరణ్,అనిల్,సయ్యద్ మబ్బు ,కుట్టి శ్రీనివాస్, ప్రభా,ఆశా,శారద,సిరిగిరి రాజు,రాందాస్ సంతోష్ ముదిరాజ్, చుంకూ శ్రీనివాస్, వెంకన్న,మంద భాస్కర్, బాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆదర్శ ప్రాయుడు : ఎన్. వినయ్



మల్కాజిగిరి, ఏప్రిల్ 14,(విజన్ ఆంధ్ర): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ఆదర్శప్రాయుడు అని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దుర్గానగర్ లో ఆయన 50 మంది చిన్న పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయధ మాట్లాడుతూ...డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలో కల్పించిన రిజ ర్వేషన్స్ ద్వారానే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. ఆనాడు అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే నేడు ఎంతో మంది విద్య, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్.ఉమారాణి, ఎం.భారత మ్మ, ఎస్.మధుకుమార్, ఎస్.విజయలక్ష్మి, వాణిశ్రీ, కీర్తి తదితరులు పాల్గొన్నారు

# అటవీ శాఖ పక్షులతో కూడిన పోస్టర్ ఆవిష్కరించిన డీఈవో

భూపాలపల్లి జిల్లా 14 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)భూపాలపల్లి డిఇఓ కార్యాలయంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర చిహ్నాలను కూడిన పోస్టర్ ను జె ఆవిష్కరించిన డీఈవో వీ రాజేందర్. జె వి ఎస్ చంద్రశేఖర్ గ్రీన్ వారియర్ మరియు కుసుమ కృష్ణ మోహన్. ఈ చినాలతో కూడిన పోస్టర్ను ప్రతి స్కూల్లో ఉండే విధంగా చూడాలని సిసిఎఫ్ ప్రభాకర్ అన్నారు. ఇవి ప్రతి స్కూల్లో ఏర్పాటు చేయడం వలన పిల్లలకు మన రాష్ట్రం పక్షుల గురించి కొంత తెలుస్తుందని అన్నారు. సింగరేణిలో 30 సంవత్సరాలు సర్వీస్ చేసి పదవి విరమణ పొందిన తర్వాత అటవీశాఖ వారి సహకారంతో పర్యావరణ పరిరక్షణ వన్యప్పుగా పరిరక్షణ పక్షుల పరిరక్షణ పై తీవ్ర కృషి చేస్తున్న చంద్రశేఖర్ ను పలువురు అభినందించారు.



# అగ్నిమాపక వారోత్సవాల గోడప్రతులు ఆవిష్కరణ

**ఫైర్ సేఫ్టీపై ప్రజల్లో అవగాహన పెంచాలి**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 14,(విజన్ ఆంధ్రా);నిర్మల్ జిల్లా కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గోడప్రతులను ఆవిష్కరించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న వారోత్సవాలను సమర్థవంతంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అగ్నిప్రమాదాల నివారణలో ముందస్తు జాగ్రత్తలు అత్యంత కీలకమని తెలిపారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజల్లో ఫైర్ సేఫ్టీపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు, డెమోలు, శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, అధికారులు శివాజీ తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా అడుగులు వేయాలి

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే శివసేనారెడ్డి**

**క్రమశిక్షణ, ఉన్నత చదువులతో జీవితంలో ఏదైనా సాధించగలం**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం, అందరూ ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో షెడ్యూల్డ్ కాస్ట్ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు డా. జి. చిన్నా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే. శివసేన రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు అంబేద్కర్ జీవితం పై పాటలు ఆలపించి ఆకట్టుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులు అంబేద్కర్ జీవితం, ఆయన ఆశయాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి గురించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు డా. జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం విద్యా ద్వారానే అంటరానితనం అస్పృశ్యతను దూరం చేయవచ్చని నమ్మారన్నారు. ఆయన ఆ రోజుల్లోనే ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని లైబ్రరీలో అన్ని పుస్తకాలు చదివిన ఘనతను సాధించారన్నారు. దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆయన న్యాయశాఖ మంత్రిగా పనిచేసినట్లు తెలిపారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం దేశంలో అమలవుతోందని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం దేశంలో పాలన జరగాలని, రాజ్యాంగ ఉల్లంఘనలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ లాంటి మహనీయుల కృషి ఫలితమే నేడు సమాజంలో సమానత్వం విరాజిల్లుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ సారిస్తోందని, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఉన్నత విద్యాలయాలు నెలకొల్పుతోందని తెలిపారు. కాబట్టి తల్లిదండ్రు లు పిల్లల్ని బాగా చదివించాలని విద్య ద్వారానే ఉన్నత స్థాయికి రాగలమని గుర్తు చేశారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే. శివసేన రెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే జ్ఞానం లభిస్తుందని, అంబేద్కర్ చెప్పినట్లుగా ఆయన సిద్ధాంతాలను అనుసరిస్తూ బాగా చదువుకోవాలని సూచించారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే ఎంతోమందికి నేడు ఎన్నో మంచి పనులు జరుగుతున్నాయని, కాబట్టి ఆయన దేవుడు లాంటి మనిషి అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రపై పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పెట్టి ఆయన ఘనతను తెలియజేయాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం సమాజానికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా సమాజానికి సేవ చేయడం కూడా ముఖ్యమైన అని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఉన్నత చదువుల ద్వారా ఏదైనా సాధించగలరని తెలిపారు. ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ ఇంటి మొత్తానికి జ్ఞానాన్ని పంచుతుందని కాబట్టి మహిళలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులను ముఖ్య అతిథులు శాలువా, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంధం నాగరాజు, ఉపాధ్యక్షులు చిరంజీవి, సభ్యులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు, కళాకారులు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపురం లో మళ్ళీ గుప్త నిధుల తవ్వకాల జోరా

## ఎర్రమ్మ ఆలయం వద్ద అక్రమ తవ్వకాలు

**-- సెలవు రోజునే తవ్వకాలే లక్ష్యం**

**-- అధికారుల పర్యవేక్షణ కరువు..**

**గ్రామస్థుల ఆందోళన**



భూపాలపల్లి జిల్లా (గణపురం) 14 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి నియోజకవర్గ గణపురం మండల కేంద్రంలో ఆదివారం చారిత్రక ప్రసిద్ధి గాంచిన గణపేశ్వర ఆలయ (కోటగుళ్ళు) సమీపంలోని పురాతన ఎర్రమ్మ ఆలయం వద్ద కొందరు వ్యక్తులు యథేచ్ఛగా తవ్వకాలు చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు కావడంతో, అధికారుల నిఘా ఉండదని భావించిన సదరు వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండానే ఈ తవ్వకాలకు ఒడిగట్టినట్లు తెలుస్తోంది.-- పాత జ్ఞాపకాలు.. నిధుల వేటకేనా అనే అనుమానం..?గతంలో ఈ ఆలయ పరిసరాల్లో భూగర్భం నుండి భారీగా బంగారు ఆభరణాలు, పురాతన నాణేలు , గుప్తనిధులు బయటపడినట్లు ప్రతీతి. దీంతో ఈ ప్రాంతంపై ఇప్పటికే నిధి అన్వేషకుల కన్ను పడింది. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో, ఇదే అదునుగా భావించిన కొందరు పురావస్తు శాఖలో ఉన్న ఈ ఆలయంలో శుభ్రత పేరుతో తవ్వకాలు జరుపుతుండటాన్ని చూసి గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.-- స్పందించని యంత్రాంగం : కాకతీయుల కాలం నాటి అపురూప కట్టడాలకు నిలయమైన గణపురంలో ఇలాంటి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా పురావస్తు శాఖ గానీ, స్థానిక రెవెన్యూ అధికారులు గానీ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక సంపదను కొల్లగొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే ఈ తవ్వకాలను నిలిపివేసి, ఆలయానికి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇలా అధికారులు లేకుండా తవ్వకాలు జరిపితే అది కేవలం గుప్త నిధుల కోసమేనని ప్రజలు భావిస్తున్నారు. ఆలయ అభివృద్ధి కోసం తవ్వకాలు జరిపితే సంబంధిత అధికారులు దగ్గర్లో ఉన్నప్పుడు మాత్రమే ఈ తవ్వకాలు జరపాలని ప్రజల కోరుకుంటున్నారు. పోలీసులు రంగంలోకి దిగి విచారణ జరపకపోతే పురాతన సంపద కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆరైవ్ - అలైవ్ పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 14..అంతకుముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరైవ్ అలైవ్ కార్యక్రమ పోస్టర్ అబ సిపి గౌస్ ఆలం.. కలెక్టర్ చిత్ర మిశ్రా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఉన్నత అధికారులతో కలిసి వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జిల్లాలో 96 గ్రామాల్లో రోడ్ సేఫ్టీకమిటీ ఏర్పాటు చేసినట్లు వివరించారు. నిర్లక్ష్యంతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని.. రక్షణాత్మక డ్రైవింగ్ పై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. తలకు తగిలిన గాయాలతోనే ఎక్కువ మంది చనిపోతున్నారని.. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుల ప్రాణాలు కాపాడిన వారికి పీఎం రహవీర్ సింగ్ పథకం కింద అందించే బహుమతి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు.

## ఘనంగా "రాజ్యాంగ నిర్మాత" జయంతి... సర్పంచ్ కట్టగూరి సురేందర్ రెడ్డి



శాలిగౌరారం, ఏప్రిల్ 14, (విజన్ ఆంధ్ర) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతిని మండలంలోని తక్కెళ్ళపహాడ్ గ్రామంలో సర్పంచ్ కట్టగూరి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## రామవరం లో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర)భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు రామవరం లో ఘనంగా నిర్వహించబడ్డాయి. 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ "జై భీమ్ ఉత్సవ కమిటీ" ఆహ్వానం మేరకు రామవరం అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుప్రియ మాట్లాడుతూ, ఆహ్వానించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, డా. అంబేద్కర్ మహత్తును వివరించారు. అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదని, మొత్తం భారత సమాజం గర్వించదగిన మహానుభావుడు అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా సహచర కార్పొరేటర్లతో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు బహుకరించారు.

## 16వ డివిజన్లో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి


**బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన మనందరి లక్ష్యం కావాలి**

**కార్పొరేటర్ మునిగడప పద్మ**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర)కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయ సాధన మనందరి లక్ష్యం కావాలని 16 వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ పిలుపునిచ్చారు. 16 డివిజన్ అంబేద్కర్ చమన్ లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హిందువులకి భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రైస్తవులకు బైబిల్ గ్రంధాలు ఎలాగో భారతీయులందరికీ భారత రాజ్యాంగం ఒక గ్రంథము లాంటిదని ఈ గ్రంథాన్ని రచించిన మహోన్నత వ్యక్తి, అందరివాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. కానీ నేడు భారతదేశ ప్రజలందరిని ఒకదాటిపైకి, చట్టానికి లోబడి పని చేసేటట్లుగా, పౌరులందర్నీ ఒక క్రమశిక్షణ మార్గంలో భారత రాజ్యాంగం నడిపిస్తుందని ఆమె అన్నారు. ఎక్కడైతే అవమానాలను ఎదుర్కొన్నారో అదే దేశంలో ప్రజలు ఆయన్ని నేటికీ కీర్తించటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని ఆమె అన్నారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని 16 వ డివిజన్ పౌరులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పౌర నాయకులు సీనియర్ న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ సరోజ, నీలవేణి, షహనాజ్ బేగం, హాజరయ్య ఈశ్వరయ్య, దుర్గయ్య ,తోగరు నరేందర్ ,దొంగ సత్యనారాయణ ,జుత్తుక దిలీప్ ,శనిగరపు నరేష్, పి ఎస్ ఎన్ మూర్తి, బట్టు శ్రీనివాస్ ,అల్లగొండ గోపి,రామ్ రాకేష్ ,వాసం బాబు ,తిట్ల దివాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ రూపకర్త సామాజిక న్యాయానికి మార్గదర్శి డా బిఆర్ అంబేద్కర్ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)బాబా సాహెబ్ డా బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పులామాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయానికి మార్గదర్శిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి భారతదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారు. అని అన్నారు ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి మచ్చేందర్ వార్డు మెంబర్లు కావటి మల్లేష్ దుర్గం ఐలమల్లు నాయకులు కావటి స్వామి తుమ్మల వెంకట్ రెడ్డి ఎర్ర సోమిరెడ్డి భూషి కిష్టయ్య ఎర్ర నవీన్ రెడ్డి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం**

**యం సి పి ఐ (యు ) ప్రజా సంఘాల నాయకులు**

శేరిలింగంపల్లి. ఏప్రిల్ 14: (విజన్ ఆంధ్ర) ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి, మియాపూర్, హైదర్ నగర్ లో ముజఫర్ అహమ్మద్ నగర్, ఓంకార్ నగర్, నడిగడ్డ తండా తదితర బస్తీలలో యం సి పి ఐ( యు ) -ప్రజా సంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు తదంతరం యం సి పి ఐ (యు) -ప్రజా సంఘ నాయకులు, పల్లె మురళి, ఇస్లావత్ దశరథ్ నాయక్, అంగడి పుష్ప గార్లు మాట్లాడుతూరాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న భారత పాలకవర్గాలు పీడిత ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసాయని ఆందోళన వ్యక్తం చేశారు .డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పీడిత బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేపట్టాలన్నారు .దేశంలోని మానవాదులు ఈరోజు భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజా హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు . రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులైన కూడు, గూడు, గుడ్డ, విద్య,వైద్యం



దేశ ప్రజలందరికీ ఉచితంగా అందే వరకు అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలంతా ఉద్యమించాలన్నారు . ఈ కార్యక్రమంలోయం సి పి ఐ (యు )- ప్రజా సంఘ నాయకులు, కుంభం సుకన్య, తాండ్ర కళావతి, టి అనిల్ కుమార్, యార్లగడ్డ రాంబాబు,శివాని, విమల, లలిత, శ్రీలత, ఇక్రాన్ షేక్, కృష్ణ, ఇసాక్, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు

## డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనతో దేశాభివృద్ధి సాధ్యం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14,(విజన్ ఆంధ్ర)రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన తో దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బి. సి. సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇన్చార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడమే కాకుండా సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, కుల, మత, వర్ణ, వర్గ ప్రాంత విభేదాలు లేకుండా దేశ పౌరులుగా అందరూ సమానమైన అని తెలుపుతూ రాజ్యాంగ రచన చేశారని, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆనాటి సమాజంలోని అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి, సమాన అవకాశాల కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. మన దేశ రాజ్యాంగం వివిధ దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని, తద్వారా నేడు దేశ పరిపాలన సులభతరమైందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద



ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు రాజ్యాంగం ప్రకారమే జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు. డి సి పి భాస్కర్ మాట్లాడుతూ.... డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ మానవతావాది అని, అందరి వాడని తెలిపారు. తాను ఎదుర్కొన్న కష్టాలు మరెవ్వరూ అనుభవించకూడదనే సంకల్పంతో సమానత్వానికి పునాది వేశారని తెలిపారు. మహిళలకు అవకాశాలు కల్పించడం, కార్మికులకు 8 గంటల పని విధానం అమలు, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం వంటి కీలక సంస్కరణలకు కృషి చేశారని అన్నారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బీర్పూర్ శ్రీనివాస్ రచించి, మామిళ్ళ లచ్చన్న ఆలపించిన గీతాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు అందరినీ అలరించాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు సి పి ఎం డా బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ ఆశయాలను సి పి ఎం పార్టీ ఆచరించి సాధిస్తుంది**

**మండల కార్యదర్శి యాస నరేష్**

జూలూరుపాడు ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల కేంద్రంలో సి పి ఎం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్నా రాజ్యాంగ రూపకల్పన కర్త యుగ పురుషుడు అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ అన్నారు జూలూరుపాడు సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి వెంకట్ యాస నరేష్ డా బీ ఆర్ అంబేద్కర్ చిత్ర పటాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశానికే కాకుండా ఇతర దేశాలకు కూడా ఒక ఆదర్శమైన రాజ్యాంగాన్ని రాసి ప్రపంచవ్యాప్తంగా యువపురుషుడిగా కీర్తించబడ్డాడని ఆయన అన్నారు ఈ దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు సమస్యల పరిష్కారానికి అనేక విధాలుగా పోరాటాలు చేసి ప్రజలతో మమేకమయ్యారని అన్నారు




పేదలకే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం పాలన చేశారని ఆయన అన్నారు ఈ దేశంలో కుల వ్యవస్థ నిర్మూలన కావాలని ప్రజలందరూ భిన్నత్వం ఏకత్వం కలిగి ఉండాలని సమానత్వంతో ఉండాలని ఆయన నిరంతర పోరాటం చేశారని ఆయన అన్నారు మహిళలకు సముచిత స్థానం కల్పించాలని రాజ్యాంగంలో అనేక అంశాలను పొందుపరిచారు అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమం లో పార్టీ మండల కమిటీ సభ్యులు వి చందర్ రావు బానోత్ మధు పద్దం సుగుణ పేరుమళ్ళ వెంకటేశ్వర్లు గడిదేశి కనకరత్నం బొడ అబిమిత్ర బొళ్ళి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత రత్నా రాజ్యాంగ నిర్మాత డా అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్.**

**పదే పదే ప్రభుత్వానికి గుర్తు చేసిన పత్రికా మిత్రులకు మహనీయునియూ పుట్టిన రోజు గుర్తుగా ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ఇస్తున్న ఎమ్మెల్యే రామదాసు నాయక్**

జూలూరుపాడు ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రధాన రహదారి చంద్రుగొండ క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డా అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూల మాల వేసి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే వ్యక్తి కాదు శక్తి అని ఆయన ప్రపంచ మేధావి మహనీయుడు పేద మధ్యతరగతి దళిత బహుజన కులాల కోసం శక్తి వంచన లేకుండా పని చేసిన గొప్ప సామాజిక సంస్కర్త అంతటి మహానుభావుడు విగ్రహా ఆవిష్కరణ చేసినందుకు నా జన్మ సార్థకమైంది ఇప్పుడు నాలాంటోళ్లు ఎంతోమంది పదవులను అనుభవిస్తు ఉన్నారంటే అవి ఆ మహనీయుడు పెట్టిన బిక్ష గా భావించాలి .విద్యావంతు ల్లో ఒకరు భారత రాజ్యాంగ రూపకల్పన కర్త గా ఆయన రాసిన రాజ్యాంగ రూపకల్పనను ప్రపంచంలోనే పలు దేశాలు భారత రాజ్యాంగ చట్టాలపై అధ్యయనాలు చేసి దాన్ని అనుసరిస్తున్నాయి అంతటి మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ స్వతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి గా పనిచేసిన ఆయన సమానత్వానికి మహిళ రిజర్వేషన్ చట్టాన్ని తీసుకొచ్చిన బాబా సభ అంబేద్కర్ కార్మికులపై ప్రత్యేక చట్టాన్ని సవరణ చేసింది ఘనత డా బాబా సాహెబ్ అంబేద్కర్ కి దక్కింది. ఆధిపత్య కుల వ్యవస్థీకరణ వ్యతిరేకించి దళిత గిరిజన బహుజన కులాల హక్కుల పై పోరాడు



గెలిచిన యోధుడు ఆయన కోసం రానున్న రోజుల్లో భవిష్యత్ తరాల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరించి ఆచరణలోకి తెచ్చే ప్రయత్నం లో ప్రతి ఒక్కరం పాలుపంచుకోవాలని కోరారు. జూలూరుపాడు పత్రికా మీడియా మిత్రులు ప్రయాణికుల సౌకర్యార్థం ఆలోచించి పదేపదే ప్రభుత్వానికి గుర్తు చేసిన పత్రికా మిత్రుల కథనాలకు మరియు ఆ మహనీయుని పుట్టిన రోజు గుర్తుగా బహుమానంగా ప్రధాన చౌరస్తా లో బస్ షెల్టర్ పనులు ప్రారంభం చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో జూలూరుపాడు మండల ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు దళిత బహుజన సంఘాలు అంబేద్కర్ అభిమాన సంఘాలు పాల్గొన్నారు.

## హక్కుల రక్షణ కోసం ఐక్యంగా పోరాడుదాం

**ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతల పిలుపు**




ఖమ్మం ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) సామాజిక సమానత్వం కోరుతూ,నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం భరతమాత ముద్దుబిడ్డ,భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడు భారత రాజ్యాంగం ద్వారా కార్మిక వర్గానికి కల్పించిన హక్కుల రక్షణ కోసం ఐక్యంగా కలిసి పోరాడుదామని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు,డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య లు పిలుపునిచ్చారు. భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం సిహెచ్.వి రామయ్య స్మారక భవనం వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రం రామారావు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఏర్పాటు అయింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాధవరావు,రోశయ్య లు ప్రసంగిస్తూ అనేక అవమానాలు అసమానతలు తన జీవిత కాలంలో ఎదుర్కొన్న బి.ఆర్ అంబేద్కర్ స్వాతంత్ర భారతదేశానికి అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అందులో కార్మిక వర్గానికి అనేక సౌకర్యాలు, హక్కులు కల్పించారని పేర్కొన్నారు. అయితే నేడు రాజ్యాంగంలో నిర్దేశించిన హక్కులు,సౌకర్యాలు కాలరాయ పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు, యజమానులకు అనుకూలంగా విధానాలు రూపొందిస్తున్న నేటి కాలంలో కార్మిక వర్గం రాజ్యాంగం నిర్దేశిత హక్కుల రక్షణ కోసం మరింత ఐక్యంగా పోరాడాలని,బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలే కార్మికులకు శరణ్యమని పేర్కొన్నారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా,హక్కుల రక్షణ కోసం పోరాడటమే అంబేద్కర్ మహాశయునికి మనము ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ అంబేద్కర్ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించిన ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు రీజినల్ మహిళా కన్వీనింగ్ కమిటీ నాయకురాలు డి.సరిత డిపో నాయకురాలు ఎస్.రామలక్ష్మి,డిపో కమిటీ కోశాధికారి గడ్డం అయోధ్య,నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,షేక్ మౌలానా,దస్తగిరి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆకుతోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్లెం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



లింగాల గణపురం ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం-కళ్లెం,అధ్యక్షులు మబ్బు క్రాంతి కుమార్ అధ్యక్షతన భీమ్ బైక్ ర్యాలీ మరియు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి భీమ్ బైక్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జయంతి వేడుకలలో కేక్ కట్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ జయంతిని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ప్రొఫెసర్ చిటకోడూరు బిక్షపతి మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు,ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించారు,సమసమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరుకున్నారని,అలాగే అంబేద్కర్ యొక్క జీవిత చరిత్రను ప్రజలలోకి తీసుకెళ్లాలని కులాలకు,మతాలకు అతీతంగా అంబేద్కర్ జయంతిని జరుపుకోవాలని మాట్లాడడం జరిగింది,అలాగే లెక్చరర్ పరశు రామ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో తీసుకెళ్ళి రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియజేయాలని మాట్లాడారు. అదే విధంగా అందరూ వక్తలు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ యువజన సంఘాల నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు.

## మిట్టపల్లి ఎల్లుపల్లి కస్తూరిబా బాలికల హాస్టల్ సందర్శించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి14 ఏప్రిల్సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి- ఎల్లుపల్లి గ్రామ శివారులో గల కస్తూర్బా గాంధీ బాలికల జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వంటగదిలోఆహారపార్థాలను పరిశీలిస్తూ అన్నం, పెరుగు, గుడ్డు, పప్పు, పప్పు చారు మాత్రమే వండినట్లు గమనించగా చేసిన పప్పు కూర పలుచగా, సాంబార్ ఇలా ఉంటుందా అని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు మెనూ ప్రకారం వండట్లేదా ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అడగ్గా కూరగాయల ఏజెన్సీ వారు ఇందాకే కూరగాయలు అందించారని రోజు మేము పాటిస్తున్నామని వంట సిబ్బంది కలెక్టర్కు తెలిపారు. కూరగాయలు వచ్చాయి కదా పిల్లలకు ఒక గంట సేపు ఆలస్యంగా భోజనం పెట్టాలని ఇంకో కూర చేసే వరకు విద్యాలయంలోనే ఉంటానని చేసిన కూర రుచికరంగా చేసి పెట్టాలని సిబ్బంది పైన ఆదేశించారు. త్వరగా అయ్యే బీరకాయ కూర వండాలని ఆదేశించారు. ఒక గంట పాటు కూర వండే వరకు విద్యాలయంలో ఉండి కూర వండాక విద్యార్థులకు పెట్టించారు. రోజు మెనూ తప్పనిసరిగా పాటించాలని చేసిన వంటలు నాణ్యతగా, రుచికరంగా వండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని వంట సిబ్బందినిఉపాధ్యాయులను హెచ్చరించారు.

## రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### సి ఐ శ్రీ లక్ష్మీ



జూలూరుపాడు ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు పోలీస్ వారి ఆధ్వర్యం లో భాగంగా జిల్లా ఎస్ పి భద్రాద్రి కొత్తగూడెం రోహిత్ రాజు ఆదేశానుసారం ఏప్రిల్ 14 న జూలూరుపాడు గ్రామం ప్రధాన రహదారి చంద్రు గొండ క్రాస్ రోడ్డు వద్ద వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ అధ్యక్షతన జూలూరుపాడు సి ఐ శ్రీ లక్ష్మీ , వివిధ శాఖలకు చెందిన మండల అధికారులతో కలిసి, రోడ్డు భద్రత నియమాల గురించి, ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు , రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు పాటించవలెనని, వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల సర్పంచులు, నాయకులు, ప్రజలు జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మసీదు బండ చౌరస్తాలో ఘనంగా డాక్టర్ బి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

శేరిలింగంపల్లి.ఏప్రిల్ 14: (విజన్ ఆంధ్ర)మసీదు బండ చౌరస్తాలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్...వాడ వాడలా ఘనంగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలుఅంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక గొప్ప సామాజిక విప్లవకారుడు, ఆర్థికవేత్త మరియు న్యాయకోవిదుడుదేశంలో ప్రతి సామాన్యుడికి ఓటు హక్కు, సమాన గౌరవం దక్కాయంటే అది కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లేఆయన జన్మించిన జన్మస్థలం-మౌ, శిక్షా భూమి-లండన్ వరకు 5 పంచాతీర్థాలు అభివృద్ధి చేసి,అత్యున్నత పురస్కారం భారతరత్న ఇచ్చి,సామాజిక సమానత్వం చూపుతూ, అంత్యోదయ సిద్ధాంతం తో వెనకబడిన వర్గాల అభ్యున్నతి కృషి చేస్తుంది,ఆయనకు నిజమైన గౌరవాన్ని కల్పించింది, ఆయన ఆశయాలను కొనసాగిస్తుంది బీజేపీ మాత్రమే....బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ఈరోజు అణగారిన వర్గాల ఆశాజ్యోతి, నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన ఉత్సవాలలో భాగంగా లింగంపల్లి డివిజన్ మసీద్ బండ గ్రామం, రాజీవ్ గృహకల్ప , చందా నగర్ డివిజన్ గంగారం, మియాపూర్ డివిజన్ ఏం. ఏ నగర్, మక్తా మహబూబ్ పేట్, ఓంకార్ నగర్, హైదర్ నగర్ డివిజన్ హైదర్ నగర్ గ్రామం, ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ ,కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ కాలనీలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన ... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకోవడం చాలా మంచి విషయమని,



అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక గొప్ప సామాజిక విప్లవకారుడు, ఆర్థికవేత్త మరియు న్యాయవాది అని, వివక్షను ఎదుర్కొంటూ, అవమానాలను భరిస్తూ కూడా ఆయన చదువును ఆయుధంగా చేసుకున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు,దేశంలో ప్రతి సామాన్యుడికి ఓటు హక్కు, సమాన గౌరవం దక్కాయంటే అది కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లేనని,అంబేద్కర్ భారత కార్మిక చట్టాల పితామహుడని, కార్మికుల పనిగంటలు రోజుకు 12 - 14 గంటలుగా ఉన్న పని సమయాన్ని 8 గంటలకు తగ్గించారు. కనీస వేతనం చట్టం, ఉద్యోగుల భవిష్యత్తు నిధి, ప్రమాద పరిహార, కార్మిక సంక్షేమ నిధి పథకాలను ప్రవేశపెట్టారన్నారు, కార్మిక సంఘాల గుర్తింపు, సమ్మె చేసుకునే హక్కు ను చట్ట బద్ధం చేశారని, మహిళ సాధికారత, సమానత్వం కోసం రాజ్యాంగ పరంగా చట్టపరంగా విశేష కృషి చేశారన్నారు, హిందుకోడ్ బిల్ ద్వార మహిళలకు ఆస్తి హక్కు, విడాకుల హక్కు కల్పించారు. ప్రసూతి సెలవలు కల్పించారన్నారు, ఎచాలా దశాబ్దాల పాటు అంబేద్కర్ పేరును కొన్ని పార్టీలు కేవలం ఓట్ల కోసం వాడుకున్నాయని, అంబేద్కర్ ని వొడగొట్టి.ఆయనను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, కానీ ఆయనకు నిజమైన గౌరవం కల్పించింది,ఆయన ఆశయాలను నిజం చేస్తుంది మాత్రం మన ప్రధాని నరేంద్ర మోదీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మాత్రమేనని, ఆయన జన్మించిన జన్మస్థలం-మౌ, శిక్షా భూమి-లండన్, దీక్షా భూమి-నాగ్‌పూర్, మహా పరినిర్వాణ స్థలం-ఢిల్లీ, చైత్య భూమి-ముంబై) పంచతీర్థాలు గా తీర్చిదిద్దింది, అభివృద్ధి చేసింది బీజేపీ ప్రభుత్వమేనని,అంబేద్కర్ మరణించిన ఎన్నో ఏళ్ల తర్వాత, బిజెపి మద్దతు ఉన్న ప్రభుత్వ హయాం లోనే ఆయనకు భారతరత్న దక్కిందని గుర్తుచేసుకోవాలన్నారు, ఎసబ్ కా సాత్ - సబ్ కా వికాస్ తో దళితులు, వెనుకబడిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సామాజిక న్యాయం - అంత్యోదయ సంకల్పం ఎబీజేపీ సిద్ధాంతమని, అంబేద్కర్ కలలుగన్న సామాజిక సమానత్వం కోసం బీజేపీ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని,ఎముద్ర మరియు స్టాండప్ ఇండియా లతో ఎస్సీ, ఎస్టీ సోదరులు కేవలం ఉద్యోగాల కోసం వెతకడం కాకుండా, ఉద్యోగాలను ఇచ్చే స్థాయికి ఎదగాలని కోట్లాది రూపాయల రుణాలు అందిస్తున్నారని, ఎఉజ్వల, ఆవాస్ యోజన లతో పేద దళిత వాడల్లో గ్యాస్ కనెక్షన్లు, పక్కా ఇళ్లు నిర్మించి మహిళల గౌరవాన్ని పెంచారన్నారు, అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు వల్లే ఈరోజు ఒక సామాన్య టీ అమ్మే వ్యక్తి ప్రధాని కాగలిగారు, ఒక గిరిజన మహిళ రాష్ట్రపతి కాగలిగారన్నారు, అంబేద్కర్ మనకు నేర్పిన సూత్రం ఒక్కటే శిక్షించు, సంఘటించు, పోరాడు, అంటే జ్ఞానాన్ని సంపాదించు, ఐకమత్యంగా ఉండు, అన్యాయంపై పోరాడు అని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, కుల మత రహిత సమాజాన్ని నిర్మించి, భారతదేశాన్ని విశ్వగురువు గా నిలబెట్టడానికి మనమందరం కంకణం కట్టుకుందామని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమాలలో ఆయా కాలనీల అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి అంబేద్కర్ జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి. ఏప్రిల్ 14: (విజన్ ఆంధ్ర)పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఆర్థికవేత్త , న్యాయకోవిందుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం, వివక్షల పై అలుపెరుగని పోరాటం చేసిన ధీశాలి, భారత రాజ్యంగ నిర్మాత ,భారత రత్న శ్రీ. డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో గల శ్రీ . డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పూలమల వేసి ఘనంగా నివాళ్లు అర్పించిన పిఎసి చైర్మన్ ఈ సందర్భంగాహా మాట్లడుతూ శ్రీ డా. బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి శుభాకాంక్షలు తెలిపి, అదేవిదంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉంది అని సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలోనే పయనించాలని, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారత రత్న డాక్టర్ అంబేద్కర్ దేశం కోసం ఎంతో కృషి చేశారని, రాజ్యాంగం రాసి నవ భారత నిర్మాణ అధ్యడు అని, ,ఈ రోజు సంక్షేమ పథకాలు ప్రతి పేద ప్రజలకు అందుతున్నావంటే అది బి ర్హాఅంబెడ్కర్హా మనకు కలిపించిన హక్కు అని ,దేశ విదేశాలు తిరిగి



రాజ్యాంగాని రచించిన మేధావి ,ఆయన ఆశయాలను ,ముందుకు తీసుకుపోయి భవిష్యత్తు తరాలకు తెలియచెయ్యాల్సిందిగా మనఅందరి బాధ్యత అని ఆయన ఆశయాలను సాధిద్దాం అని, అందుకు ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం ,స్పూర్తిదాయకం అని, ఆయన చూపిన బాటలో యువత పయనించాలని నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని . మనం ఎంచుకున్న మార్గం వెంట ఎలాంటి జంకు లేకుండా ముందుకు సాగిపోవాలనేదే భారత రాజ్యాంగ నిర్మాత, సమ సమాజ స్థాపన ఆలోచన ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయమని, ప్రయాణం మొదలుపెడితే లక్ష్య సాధన వరకు వెనుక అడుగు వేయనీయదని అంబేద్కర్ బోధించాడు, ఆ మహనీయుడు చూపిన బాటలోనే ఈరోజు భారతదేశ వ్యవస్థలు నిర్మాణం కావడం దేశ ప్రజలందరికీ గర్వకారణం అని వ్యాఖ్యానించారు. ఇదొక్క మనకే పరిమితం కాలేదు.. ఇతర దేశాలు సైతం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకోవడం నిజంగా మనందరికీ గొప్పతనం అని వివరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కనబరిచిన దార్శనికతతోనే దళిత గిరిజన బహుజన వర్గాలతోపాటు సకల జనులందరికీ ఆర్థిక, సామాజిక న్యాయం, అన్ని రంగాల్లో సమాన న్యాయం అమల్లోకి వచ్చిందన్నారు. ఆయన కృషి ఒక్కటని ఏం చెప్పగలం.. వారికి మనం ఎంత చేసినా తక్కువేనని, ఆయన అత్యున్నత ఆశయాలను అనుసరించేందుకు నిత్యం స్ఫూర్తి పొందాలని , ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో అక్షర బాట పట్టాలని, చదువును ఆయుధంగా మలుచుకొని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని, అప్పుడే ఆ మహనీయుడి ఆశయాలకు సార్థకత అవుతుంది అన్నారు. అలా మనం ఎదిగినప్పుడే అంబేద్కర్ కు మన నిజమైన నివాళి అర్పించినట్టనితెలిపారుఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ పితామహుడి జయంతి



చింతకాని, ఏప్రిల్ 14: విజన్ ఆంధ్రభారత రాజ్యాంగ నిర్మాత, అపర మేధావి, అంటరానితనం నిర్మూలనకై జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చింతకాని మండల వ్యాప్తంగా మంగళవారం ఉదయం నుంచే అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన అంబేద్కర్ ఆశయాలను కొనియాడారు. యువకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీలు నిర్వహించారు. “అణగారిన వర్గాలకు విద్య, సమానత్వం, ఆత్మగౌరవం అందించేందుకు అంబేద్కర్ చేసిన త్యాగం మరువలేనిది. ఆయన రచించిన రాజ్యాంగమే నేడు మనందరికీ రక్షణ కవచం” అని పలువురు వక్తలు కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చదువుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు, మిఠాయిల పంపిణీ చేశారు. దళిత సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ‘జై భీమ్’ నినాదాలతో గ్రామాలన్నీ మార్మోగాయి. మండల వ్యాప్తంగా జయంతి వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు

## రాత్రికి రాత్రే తుమ్మలమ్మ చెరువు ఖాళీ..?

### 500ఎకరాల ఆయకట్టుకు ఎసరు



చింతకాని, ఏప్రిల్ 14: విజన్ ఆంధ్ర...ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌కు అతి సమీపంలోనే నీటి దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపంతో చింతకాని మండలం నామవరం,జగన్నాథపురం గ్రామాల సరిహద్దులోని తుమ్మలమ్మ చెరువు నీరు రాత్రికి రాత్రి కనుమరుగవుతోంది. దీంతో సుమారు 500 ఎకరాల ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.వెనుకబడిన వర్గాలు,మత్స్యకారుల జీవనోపాధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి చెరువులు, కాలువలను అభివృద్ధి చేసింది. అయితే, కొందరు పెద్దల లోపాయికారి ఒప్పందంతో ఈ చెరువును ఓ కాంట్రాక్టర్‌కు లీజుకు అప్పగించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాన్ని అదునుగా చేసుకున్న కాంట్రాక్టర్ పగలు-రాత్రి తేడా లేకుండా చెరువు నీటిని బయటకు వదిలేస్తున్నాడని రైతులు, పశు యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై రైతులు కాంట్రాక్టర్‌ను నిలదీయగా, “నేను ఈ చెరువును లీజుకు తీసుకున్నాను. అధికారులకు, సభ్యులకు తెలిసే తీసుకున్నాను. మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి” అంటూ బహిరంగంగానే బెదిరింపులకుదిగుతున్నాడని గ్రామస్థులు తెలిపారు. నిబంధనల ప్రకారం చెరువు తూముల తాళాలు ఇరిగేషన్ శాఖ లష్కర్ల వద్ద ఉండాలి. కానీ, ఇక్కడ తాళాలన్నీ కాంట్రాక్టర్ చేతులలోనే ఉన్నాయని, ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందని వారు ఆరోపించారు.వచ్చేది ఎండాకాలం. ఇప్పుడే నీళ్లు ఖాళీ చేస్తే చుట్టుపక్కల బావులు, పిల్ల కాలువలు పూర్తిగా ఎండిపోతాయి. ఈ చెరువు కింద దాదాపు 500 ఎకరాల ఆయకట్టు ఉంది. పంటల పరిస్థితి ఏంటి మూగజీవాలు దాహంతో అలమటించాలా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . పంట ఎండిపోతుందని పలుమార్లు అధికారులకు అర్జీ పెట్టుకున్నా, ‘ప్రభుత్వ ఆదేశాల మేరకే నీళ్లు విడుదల చేస్తాం’ అని చెప్పి తప్పించుకుంటున్నారని వాపోయారు. మరి ఇదేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు.కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఇంత జరుగుతున్నా ఎన్ఎస్పీ ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా నీటిని ఇష్టానుసారంగా విడుదల చేస్తున్న కాంట్రాక్టర్‌పై, అతనితో కుమ్మక్కైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లిఉన్నతాధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని, ఆయకట్టును కాపాడాలని బాధిత రైతులు కోరుతున్నారు...

## సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి.ఏప్రిల్ 14; (విజన్ ఆంధ్ర)భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ మరియు ఇతర ఉన్నతాధికారులు మరియు పోలీసు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన అసమాన సేవలను మరియు రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్ ఏడీసీపీ షమీర్, సి ఎస్ డబ్ల్యూ ఏడీసీపీ హనుమంతురావు, ఆర్ఐ లు రామారావు, వీరలింగం, అనిల్, నాగరాజు రెడ్డి, నాగరాజు, వీరారెడ్డి, బి.డి టీమ్ సభ్యులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, సి.ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది మరియు కమీషనరేట్ కార్యాలయ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులను సన్మానించిన వాసవి క్లబ్ సభ్యులు



మక్తల్ ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) మక్తల్ పట్టణంలోని అగ్నిమాపక పోలీసులను వాసవి క్లబ్ సభ్యులు శాలువా పూలమాలతో సన్మానించారు మంగళవారం జాతీయ అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా పోలీసులకు సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని వాసవి క్లబ్ సభ్యులు పేర్కొన్నారు అంతేకాకుండా 108 అంబులెన్స్ సిబ్బందిని కూడా సన్మానించడం జరిగిందని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విధి నిర్వహణ చేపడుతున్న ఆయా శాఖల అధికారులకు సన్మానించడం వాసవి క్లబ్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు అంతేకాకుండా ఆయా శాఖల అధికారులు తమ విధి నిర్వహణ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మనసుల్లో నిలిచిన అధికారులను వాసవి క్లబ్ సభ్యులు గుర్తించి వారిని ఆయా శాఖల దినోత్సవం వల్ల సందర్భంగా వారిని సన్మానించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా వి 108 ఏజెంట్ ట్రెజరర్ మనసాని నాగరాజ్ ఫస్ట్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్ బిల కంటి నరసయ్య కోశాధికారి తాళ్లపల్లి పవన్ ఫైర్ ఇన్చార్జి ఏఎస్ఐ నరేష్ గౌడ్ ఫైర్ సిబ్బంది లతోపాటు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారుచీజ్‌10 ఫైర్ సిబ్బందిని సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

## అంబేద్కర్ స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేయాలి

## కేపీహెచ్బీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్14(విజన్ ఆంధ్ర);-నేటి తరం యువత అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.మంగళవారం భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి కేపీహెచ్బీ ఫేజ్ 9 కాలనీలో కొప్పు కళ్యాణ్ మహారాజ్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలకు పలు పార్టీల నాయకులు,వివిధ సంఘాల ప్రతినిధులు ముఖ్య అతిధులుగా హాజరై కేక్ కోసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజానికి స్వేచ్ఛ,సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ప్రపంచంలోని పలు రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత రాజ్యాంగంలో ప్రజలకు అవసరమైన ప్రాథమిక హక్కులను పొందుపరిచారని తెలిపారు. దేశంలోని ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి అపూర్వమని అన్నారు.భారత రాజ్యాంగ రచనకు రెండు సంవత్సరాలు పదకొండు నెలలు పదెనిమిది రోజులు సమయం పట్టిందని,ఆ కాలంలో ఆయన చేసిన త్యాగాలు అమూల్యమని గుర్తు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విద్య, ఉద్యోగాలలో అవకాశాలు కల్పించి సామాజిక న్యాయం సాధించేందుకు పునాది వేశారని



పేర్కొన్నారు.ఆర్టికల్ 15, 16, 340 ద్వారా బలహీన వర్గాల రక్షణకు మార్గం సుగమం చేశారని తెలిపారు. కులవ్యవస్థ నిర్మూలన కోసం,సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు.కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రీతమ్ రెడ్డి, క్రాంతిజ్యోతి సంస్థల చైర్ పర్సన్ డాక్టర్ రజిని రుద్రమ,నాయకులు సంజీవ్ కుమార్,శ్రీనివాస్, కొప్పు శిరీష,శివలీల,మనోహర్ ప్రశాంత్,గణేష్,బాలు, అమర్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లుట్ల గ్రామంలో భారత రత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

లింగాల గణపురం ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని నెల్లుట్ల గ్రామంలో భారత రత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వంగ సతీష్ ,నల్ల విల్సన్,



తాండ్ర యాకోబు,గోరిగె సాయిలు, బండారి మమత అశోక్,కత్తి శ్రీవాని సీనియర్ నాయకులు నల్ల లక్ష్మయ్య, నల్ల మైసయ్య, నల్ల లాజర్, మారబోయిన కొమరయ్య,నరగొని లింగమూర్తి, నల్ల పరశు రాములు, నల్ల భాస్కర్, ఎండి రియాజ్ ,ఎదునూరి నరేష్ ,నల్ల రవి, చీటూరి ఎల్లయ్య, బండారి అశోక్,నల్ల సుధీర్, మిడతపల్లి పరశురాం, దామర లక్ష్మణ్, నల్ల కమలాకర్,దామర కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టు విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

### ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర కాంట్రాక్టు విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంట్రాక్టు టెక్నికల్ ఫీల్డ్ ఉద్యోగులు విద్యార్హతలను బట్టి ఎపిఎస్ఇబి రూల్స్ అమలు చేయాలని ఉమ్మడి జిల్లా కాంట్రాక్ట్‌ఉద్యోగులు ఈ రోజు ప్రభుత్వ విప్ ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు శ్రద్ధగా విన్న ఆయన మీ సమస్యల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కాంట్రాక్టు విద్యుత్తు ఉద్యోగుల సంఘం చైర్మన్ జఖి, డివిజన్ చైర్మన్ పెంటయ్య, నాయకులు తిరుమలేష్, గౌరయ్య, శ్రీను, హన్మంతు రెడ్డి, నజీర్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర)భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కుల పితామహుడు డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, బాల్యం నుంచే కులవ్యవస్థలోని అన్యాయాలను ఎదుర్కొంటూనే ఉన్నత వ్యిను సాధించి ప్రముఖ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు మరియు సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. విదేశాల్లో విద్యాభ్యాసం చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసి బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన మహానీయుడని కొనియాడారు. నేటి యువత ఆయన ఆశయాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు ప్రతాప్, వెంకటేశ్వర్లు, ఇంద్రశేనారెడ్డి, కరుణాకర్, ఆర్ఐలు సుధాకర్, రవి, నరసింహారావు, లాల్ బాబు, కృష్ణారావు, ఎస్సైలు జి.ప్రవీణ్, జె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం - ధర్మ టీచర్స్ యూనిటీ జిల్లా అధ్యక్షుడు రవిచంద్రన్ మహారాజ్



మహబూబ్ నగర్, అర్బన్ 14ఏప్రిల్, విజన్ ఆంధ్ర రాజ్యాంగ రూపశిల్పి భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ధర్మ టీచర్స్ యూనిటీ జిల్లా అధ్యక్షుడు రవిచంద్రన్ మహారాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ గ్రామర్ హై స్కూల్ పదవ తరగతి పరీక్షా పత్రాల మూల్యాంకన కేంద్రం వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరీక్షా పత్రాల మూల్యాంకన కేంద్రం పర్యవేక్షకులు కమలాకర్, ఎంఈఓ అనంతప్ప, ఉపాధ్యాయులు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణఅనంతరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ కమలాకర్, జీహెచ్ఎంల సంఘం అధ్యక్షులు అనంతప్ప, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, డీసీఈబీ సెక్రెటరీ వెంకట్ రాములు , జిహెచ్ఎం వెంకట్ రాములు మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా ధర్మ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

## భూపాలపల్లి జిల్లాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



భూపాలపల్లి జిల్లా 14 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ దగ్గర జిల్లా షెడ్యూల్డ్ కులాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకల్లోజిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , కలెక్టర్ రాహుల్ శర్మ , ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి తో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే , కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛకు మార్గదర్శకమని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని,విద్య మరియు సామాజిక చైతన్యం ద్వారానే సమాజం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనమునకు మంజూరి ఇచ్చామని, అంబేద్కర్ జంక్షన్ను అభివృద్ధి చేస్తామని, కోర్టు భవనమును మంజూరి ఇచ్చామని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ :-- యువకులు మాట్లాడడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా ప్రజలు పోలీసులకు అన్ని విధాల సహకరించాలని రోడ్డు భద్రత పాటించాలని మనం వాహనాలు నడిపేటప్పుడు అతివేగంగా కాకుండా నిదానంగా నడపాలని హెల్మెట్ తప్పనిసరి ధరించాలని ధరించని పక్షములో మీకే కాదు మీ ఎదుట వచ్చే ప్రయాణికులు కూడా ఇబ్బందులు పడే అవకాశం ఉన్నది ఈ విషయమై పోలీసులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం వస్తుంది అన్నారు. ముఖ్యంగా ధర్నాలు రాస్తారోకులు చేసేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు , జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , డిపిఆర్ఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ శ్రీ అంబాల శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ , అడిషనల్ ఎస్పీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ , స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబెడ్కర్ జయంతి వేడుకలు

### డీసీసీ కార్యాలయంలో సహపంక్తి భోజనం - హాజరైన డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సహపంక్తి భోజనం (న్యాయ బోజ్) కార్యక్రమం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడితోపాటు ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ ఎం.సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అన్ని వర్గాల ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. డీసీసీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిఅంతకుముందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ సర్వతో ముఖాభివృద్ధికి అంబేద్కర్ చేసిన సేవలు ఆమోఘమని అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించినప్పుడే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, వినోద్ కుమార్, జహీర్ అఖ్తర్, సీజే బెనహర్, బుద్ధారం సుధాకర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, లింగంనాయక్, గోనెల శ్రీనివాసులు, పరమేష్, సీబీ శ్రీపూజిత, ఉమేర్ కొత్వాల్, పీర్ సాధిక్, సుభాష్ ఖత్రి, అలీం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్



తిమ్మాపూర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 14. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మహాత్మ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహాత్మా నగర్ గ్రామ పారిశుద్ధ కార్మికులకు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర గా,బిజెపి నాయకులు, కార్యకర్తలు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి,వేల్పుల ఓదెలు, రామిడి మహేందర్ రెడ్డి, పిట్టల మహేష్, మహాత్మా నగర్ గ్రామస్తులు పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ను సన్మానించిన రామకృష్ణ కాలనీ బిజెపి నేతలు. తిమ్మాపూర్ మండల బీజేపీ నూతన అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన చింతం శ్రీనివాస్ ను రామకృష్ణ కాలనీ గ్రామ బిజెపి నేతలు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వర చారి, బూత్ అధ్యక్షులు కోతి రాజు, రేగూరి సుగుణాకర్, సిద్ధ చిరంజీవి తో పాటుగా సీనియర్ బీజేపీ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి,దుర్గుంటి శేఖర్ రెడ్డి, ఎడ్ల భూంరెడ్డి,వేల్పుల ఓదయ్య,సోన్నాకుల తాపాల్. శ్రీనివాస్, రాజు,తాళ్లపెల్లి మల్లయ్య,శాబోలు గణేష్, అలువాల లింగమూర్తి,భూతం దేవ్, బాలాజీ, తుర్పాటి శ్రీనివాస్, పోలవేణి ఓదెలు,బోళ్ల శంకర్, గంగు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సేవలతోనే నగరపాలక సంస్థ పరిశుభ్రత

### బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14,(విజన్ ఆంధ్ర)భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులను మంచిర్యాల పట్టణం ఏకలవ్య ఆశ్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ కార్మికుల కాళ్లు కడిగి సన్మానించి వారికి నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ప్రతి రోజు కార్పొరేషన్ ను పరిశుభ్రంగా ఉంచుతూ విస్తృత సేవలు అందిస్తున్న కార్మికులను గుర్తించి వారిని అంబేద్కర్ జయంతి రోజున ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో సత్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ఉదయం నుండి రాత్రి వరకు వారి ఆరోగ్యాన్ని పనంగా పెట్టి, ఎలాంటి విపత్తు వచ్చిన కూడా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, దుర్గం అశోక్, కస్తూరి నాగరాజు, బొట్ల అనిత, ఆకుల అశోక్ వర్ధన్, జయరామ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, మంత్రి రామన్న, కొండ వెంకటేష్, చిరంజీవి, తరుణ్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దదర్ పల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు



మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర పెద్దదర్పల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీప్తి రఘురాం గౌడ్ ూ× వెంకటేష్ సార్,ఎఎఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ. వెంకటయ్య, సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి నాగన్న, స్వాతి ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జంబులయ్య, మాజీ సర్పంచులు వెంకన్న, కృష్ణయ్య గౌడ్ రామస్వామి గౌడ్, వార్డు మెంబర్స్ ఆటో వెంకటయ్య కామారం వెంకటయ్య చెన్నయ్య, సత్యమ్మ, శివనీల ,విజయలక్ష్మి ,యాదయ్య గౌడ్, రవీందర్ గౌడ్,నాయకులు ప్రవీణ్ కుమార్ గౌడ్ పిపి వెంకటేష్, రాములు గౌడ్, గోవర్ధన్, మన్యం, వేణు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ చూపిన మార్గం అందరికీ ఆదర్శం
### -టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి
### - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో. (ఏప్రిల్ 14)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లాలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్‌బి ఆర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకుని రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని, సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, డాక్టర్‌బి ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్మరణీయుడని అన్నారు. భారత రాజ్యాంగం గొప్పదని, యువత చదువుపై దృష్టి సారిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ధైర్యం, నమ్మకంతో ముందుకు సాగితే వారి భవిష్యత్తు మాత్రమే కాక దేశ ప్రగతికి కూడా తోడ్పడుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

## విద్యతోనే సామాజిక మార్పు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 14..మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సహా కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సుడా చైర్మన్ కోమటీరెడ్డి నరేందర్ రెడ్డి, ఉన్నత అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని.. ఖండాలు సముద్రాలు దాటి ఉన్నత విద్య అభ్యసించారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మేధావిగా పేరుగాంచారన్నారు.

సుమారు 30 డిగ్రీలు పూర్తి చేసిన అంబేద్కర్.. నా సేవలు నా దేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారతదేశానికి వచ్చి సేవలందించారన్నారు. విదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి.. అన్ని వర్గాలకు మేలు చేసేలా భారతదేశ రాజ్యాంగం రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని వివరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. పిల్లలను కూడా అంబేద్కర్ మాదిరి ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. లిఅంబేద్కర్ ఆశయాలతో ముందుకెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వంలి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేస్తూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి సాధ్యం కానీ ఎస్సీ వర్గీకరణ చేసిందన్నారు. కేబినెట్లో నలుగురు దళిత మంత్రులు ఉన్నారని.. స్పీకర్, డిప్యూటీ సీఎంగా దళితులే ఉన్నారని.. కరీంనగర్ జిల్లాలో ముగ్గురం దళిత ఎమ్మెల్యేల ఉన్నామని.. మమ్మల్ని సంప్రదిస్తే అండగా ఉంటామని పేర్కొన్నారు. లికలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూలిఅంబేద్కర్ ఆలోచనలు,ఆశయాలకు అనుగుణంగా మనం పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వ్యక్తిగత ఎదుగుదల కంటే సామాజిక ప్రయోజనాలే గొప్ప అని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. మనం అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలకు అంబేద్కర్ కృషే కారణమన్నారు. ప్రజలు , సంఘాల నాయకులు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని.. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంబేద్కర్ జీవిత చరిత్ర చదవాలని యువతకు సూచించారు. లిసిపి గౌస్ ఆలం మాట్లాడుతూలిఅంబేద్కర్ చెప్పిన మాటలు వఒబఝ్వ - శీతీస్త్రుఅఱఓవ నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే మనం ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. తాను ప్రభుత్వ విద్యాసంస్థల్లో, స్కాలర్షిప్ తో చదివి ఈ స్థాయికి చేరినట్లు సీపీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం , చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని బలంగా నమ్మిన అంబేద్కర్ ఆ రోజుల్లోనే లండన్ వెళ్లి ఉన్నత చదువులు చదివారని వివరించారు. ఆయన చదివిన చదువుకు ఎంతో సంపాదించే వారని.. కానీ దేశం కోసం తన జీవితం త్యాగం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సుమారు 50 వేల పుస్తకాలు ఉన్న అతని ఇంటిని దేశంలోనే పెద్ద ప్రైవేట్ లైబ్రరీగా చెప్పుకుంటారని అన్నారు. కేంద్ర న్యాయ, కార్మిక మంత్రిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేలిమాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో మనం ఎడ్యుకేషన్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. బలహీన వర్గాల అభివృద్ధికి, సామాజిక సమస్యల పరిష్కారానికి చదువే మూలమని అన్నారు. అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని సూచించారు. లిసుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలి అంబేద్కర్ అందరివాడని.. ఆయన ఆలోచనలను మనం ఆచరించి చూపాలని పిలుపునిచ్చారు. ఆనవాయితీ ప్రకారం భీమ్ యాత్రను ప్రారంభించారు. ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో , మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, తీఎశీ మహేశ్వర్ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### నగర పాలక సంస్థ కమిషనర్ అన్వేష్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14,(విజన్ ఆంధ్ర )డా బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయని,అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరు కొనసాగించాలని మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ జి. అన్వేష్ అన్నారు. అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని ఐబి చౌరస్తా లోగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ వెంకటసాయి, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 14..భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా.బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , బీసీ యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్, జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్లితో కలిసి కోర్టు చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగమును తయారు చేయడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని మరియు అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోంది అంటే దానికి కారణం ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగం సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు..

# సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు...

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



కల్లూరు/తల్లాడ, ఏప్రిల్ –14 ( విజన్ ఆంధ్ర) : ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో సుమారు 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంత అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. యంగ్ ఇండియా పాఠశాలలు అలాంటి ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల్లో ఒకటని, ప్రతి పాఠశాల సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడుతున్నదని తెలిపారు. అభివృద్ధి కేవలం కాగితాలపై కాకుండా క్షేత్ర స్థాయిలో కనిపించేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో పేదలకు ఇళ్ల నిర్మాణం విస్మరించిందని, ప్రజా ప్రభుత్వం ప్రస్తుతం మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. త్వరలోనే రెండో దశ ప్రారంభించి, తరువాత మూడో, నాలుగో దశల్లో కూడా ప్రతి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. విద్యే పేదలకు ప్రభుత్వం అందించే అత్యంత విలువైన ఆస్తి అని పేర్కొన్న మంత్రి, ప్రతి నియోజకవర్గంలో సుమారు 25 ఎకరాల్లో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మించి అన్ని వర్గాల, మతాల పిల్లలు ఒకేచోట చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాను కల్లూరుకు చెందిన వాడినని, కల్లూరు యంగ్ ఇండియా పాఠశాలను పాలేరు కంటే ముందే పూర్తి చేసేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్మరణతో ఘన నివాళి

**- జయంతిని ఘనంగా నిర్వహించిన సూరవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయ విద్యార్థులు**

**- ముఖ్య అతిథిగా విసి వెలుదండ నిత్యానంద రావు**

హైదరాబాద్ , విజన్ ఆంధ్ర(14): భారత రాజ్యాంగ రత్న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, సూరవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయంలో ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో, విద్యార్థులు అధ్యాపక బృందం ఘనంగా వేడుకలు నిర్వహించారు, ఈవేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన విసి నిత్యానంద రావు, రిజిస్టర్ కోట్ల హనుమంత రావులు మాట్లాడుతూ, భారతదేశ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించ బడిన పేరు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ కేవలం ఒక న్యాయవాదిగానో, రాజ్యాంగ నిర్మాతగానో మాత్రమే కాకుండా ఒక గొప్ప సంఘ సంస్కర్తగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన నిలిచి, ఆయన జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే ఒక అద్భుత గాథ అని, అంబేద్కర్ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చి సమాజంలో నెలకొన్న కుల వివక్షను చూసి తీవ్రంగా కలత చెందుతూ, అంటరాని తనం అనే సాంఘిక దురాచారానికి వ్యతిరేకంగా తన జీవిత మంతా ధారపోసారని, ఈపోరాటంలో భాగంగా ఆయన అనేక ఉద్యమాలు నిర్వహిస్తూ, వెనుక బడిన తరగతుల కోసం ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్ స్థాపించి దళితుల హక్కుల కోసం ఒక బలమైన వేదికను ఏర్పాటు



చేశారు, ఆయన చేసిన కృషి ఫలితంగానే నేడు అణగారిన వర్గాలకు కొన్ని రక్షణలు లభించాయి, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, రాజ్యాంగ రచన కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి డాక్టర్ అంబేద్కర్ ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఎన్నిక కావడం యావత్ దేశానికి గర్వ కారణంగా నిలిచింది, ఆయన తన అపారమైన జ్ఞానంతో, రాజ నీతిజ్ఞతతో ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాలలో ఒకటైన భారత రాజ్యాంగాన్ని రూపొందించారు, ఈభారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పిస్తుంది, కులం, మతం, జాతి, లింగ భేదం లేకుండా అందరూ సమానమేనని స్పష్టం చేస్తుంది, ముఖ్యంగా అణగారిన వర్గాలకు ప్రత్యేక రక్షణలు కల్పించబడ్డాయి, విద్య ఆర్థిక అభివృద్ధి, మహిళల హక్కుల కోసం కూడా ఆయన గట్టిగా పోరాడారు, హిందూ సమాజంలోని కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తన జీవితాంతం సమాజంలోని బలహీన వర్గాల కోసం పోరాడారు, ఆయన చూపిన బాట నేటికీ మనకు మార్గ దర్శకంగా ఉంది, ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత, డాక్టర్ అంబేద్కర్ ఒక గొప్ప నాయకుడు సంఘ సంస్కర్త, రాజ్యాంగ నిర్మాతగా ఎప్పటికీ చిర స్మరణీయుడు, ఆయన జీవితం మనందరికీ ఆదర్శం అంటూ, వక్తలు ప్రసంగిస్తూ విద్యార్థులు అధ్యాపక బృందంతో కళాశాల ఆవరణలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు, ఈ వేడుకల్లో జానపద కలల శాఖ విద్యార్థులు అంబేద్కర్ను స్మరిస్తూ పాడిన పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీసెల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ పాల్, భాషా భివృద్ధి శాఖ పీఠాధిపతి రత్నశ్రీ, సామాజిక తదితర పీఠం డిన్, ప్రొఫెసర్ పద్మప్రియ, కళల మరియు జర్నలిజం శాఖ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్ హసీన, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## మాదాసికుర్వలకు ప్రభుత్వంఎస్సీ సర్టిఫికెట్లుఇవ్వాలి.



ఊట్కూర్, ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర) ప్రభుత్వం మాదాసికుర్వ కుల కులస్తులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని అమీన్ పూర్ మాదాసి కుర్వ సంఘం అధ్యక్షులు చిన్న అయ్యల ప్పవిజ్ఞప్తిచేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని అమీన్ పూర్ లో అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించితమకు ఎస్సీ కుల ధ్రువీకరణపత్రాలు ఇప్పించేవిధంగాచూడాలనివిజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదాసి కుర్వ కులస్తులు రాత్రి పగలు తేడా లేకుండా గొర్రెలు మేకలు కాస్తూ రాత్రి పగలు తేడా లేకుండా అడవిలో జీవనం కొనసాగిస్తున్నామనిఅన్నారు. ప్రభుత్వం తమకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో తమకు సర్టిఫికెట్లు ఇచ్చేవరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ టప్ప నాగేష్, మాదాసి కుర్వ సంఘంఉపాధ్యాయుడు డి నరసప్ప, జి సిద్ధప్ప,రమేష్ ,కే నర్సప్ప, జి చిన్న నరసప్ప,నరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి!!

**- తమ్మినేని వీరభద్రం**



ఖమ్మం, ఏప్రిల్ 14, 2026.: వర్గ ఉద్యమాలు, సామాజిక ఉద్యమాలలో ప్రజలు పాల్గొనడమే అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా ఆఫీసులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రసంగించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కు నిజమైన నివాళి అంటే ప్రజలందరూ వర్గ సామాజిక పోరాటాలు పాల్గొని ఆయన అన్నారు. ఈ దేశంలో కులం, వర్గం పెనవేసుకొని ఉన్నాయని, అందుకే రెండింటి పైన ఒకేసారి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్ర పాలకవర్గం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీసేయాలని చూస్తుందని దాన్ని రక్షించుకోవడం నేడు ప్రజల ముందున్న ప్రధాన కర్తవ్యం అని, అందుకే రాజ్యాంగ రక్షణ కోసం ప్రజలు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అదే అంబేద్కర్ ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన.ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,



భూపాలపల్లి జిల్లా 14 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ప్రతిభావంతమైన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా గొప్ప సంఘ సంస్కర్తగా సేవలందించారని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు. అలాగే, స్వాతంత్ర్య భారతదేశపు తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ శిల్పిగా అంబేద్కర్ సేవలు అమూల్యమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను సమాజంలో స్థాపించడంలో ఆయన పాత్ర అత్యంత గొప్పదని తెలిపారు. 1ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, ఆర్ఐ రత్నం, ఆర్ఎస్ఐ ఫిరోజ్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆయుధాలు... చట్టబద్ధత... నైతికత.. విజ్ఞానం!!



ఖమ్మం ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర ) : వేల ఏళ్ల సామాజిక అణిచివేతను, వ్యవస్థీకృత అసమానతలను కేవలం తన మేధో శక్తితో సవాలు చేసిన అజయ్యోధుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. 18 91 ఏప్రిల్ 14న జన్మించిన ఆయన అంటరానితనం అనే సామాజిక వ్యాధికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టిన శక్తివంతమైన బాణం. కేవలం తిరుగుబాటు అంటే విధ్వంసం కాదని, అది విజ్ఞానంతో కూడిన పునర్నిర్మాణం అది ఆయన నిరూపించారు. చారిత్రక నేపథ్యంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో భారత రాజ్యాంగ రచన సాగింది. వ్యక్తిగత స్వేచ్ఛకు పెద్దపీట వేస్తూనే, సామాజిక న్యాయం మరియు ఆర్థిక సమానత్వాన్ని మేలవించిన ఆయన సమతుల్య దృక్పథం అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. కార్మికుల పనిగంటలను 12 నుండి 8 గంటలకు తగ్గించడం ద్వారా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఆయన తెచ్చిన సంస్కరణలు నేటికీ పారిశ్రామిక రంగంలో ప్రామాణికంగా నిలుస్తున్నాయి. జాతీయ నేర గణాంకాల సంస్థ ఇతర సామాజిక అధ్యయన నివేదికలు చూపుతున్నట్లుగా సామాజిక అసమానతల అవశేషాలు ఇంకా పూర్తిగా అంతరించిపోలేదు. రాజ్యాంగం అందించిన హక్కులు న్యాయవ్యవస్థలోని రక్షణలు విద్యా అవకాశాల విస్తరణ ఇవన్నీ అంబేద్కర్ ఆలోచనల ప్రత్యక్ష ఫలితాలు. సాంకేతిక యుగంలో కూడా సామాజిక న్యాయం సమాన అవకాశాలు మానవ గౌరవం వంటి అంశాలు చర్చలో నిలవడం ఆయన ఆలోచనల సమకాలీనతను స్పష్టం చేస్తుంది. వ్యవస్థలను ధ్వంసం చేయడం కాదు వాటిని సరిదిద్దడం అదే అంబేద్కర్ మార్గం. చట్టబద్ధత, నైతికత, విజ్ఞానం ఈ మూడు ఆయుధాలతో చేసిన పోరాటం యుగాలను దాటే శక్తి కలిగింది. నేటి భారతం ఎదుగుతున్న ప్రతి అడుగులోనూ ఆయన మేధస్సు ప్రతిధ్వనిస్తుంది. తిరుగుబాటు అంటే అల్లర్లు, కాదు, అది అవగాహనతో కూడిన మార్పు, అదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన శాశ్వత సత్యం. అని ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్కా సత్యనారాయణ నంది అవార్డు గ్రహీత సామాజిక సేవకులు వికాస వేదిక గౌరవాధ్యక్షులు ఖమ్మం వారు అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ ఎంతో పొందామని ఈరోజు జడ్పీ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉద్యోగ సంఘాలు, రిటైర్ ఉద్యోగుల సంఘాలు, కవులు ,రచయితలు, ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ,బాగా ఘనంగా ,జరిపారు.

# అంబేద్కర్ చౌరస్తాలో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక Arrive Alive కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ డాక్టర్ వినీత్ సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు .రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు .ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్, ఎస్పీ లు సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.

**బిరహదారి భద్రతా ప్రతిజ్ఞ..**

నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అని ప్రజలు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత, సత్య యాదవ్, సి ఐ శివ శంకర్, ఆర్ టి ఓ మేఘా గాంధీ, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, పురుషోత్తం, కృష్ణ చైతన్య, పోలీసులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి**



మునుగోడు ఏప్రిల్ 14(విజన్ఆంధ్ర న్యూస్) : మండల కేంద్రంలోనీ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం రోజున భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.భారత రాజ్యాంగ రూపశిల్పి దళిత బలహీన వర్గాల ఆశాజ్యోతి సమసమాజ స్థాపకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తుకు తెచ్చారు,అంబేద్కర్ ఆశయాలను నేటి యువత సాధించాలని సామాజిక న్యాయం ,అంటరాని తనం పై చేసిన పోరాటం మరువలేమన్నారు,భారత రాజ్యాంగ రూపకల్పన ద్వారా పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన మహాయుడు ఆశయాలు నేటి సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని గుర్తుకు తెచ్చారు. ఈ కార్యక్రమంలో.కంచర్ల సందీప్, దుబ్బ పురుషోత్తం, దుబ్బ భాస్కర్, రెడ్డిమల్ల వెంకటేష్, దుబ్బ అనిల్, వివిధ సంఘాల నాయకులు,గ్రామస్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర) : భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పల్లెర్ల సెంటర్ లో బీజేపీ బూత్ అధ్యక్షులు లోడి బద్రి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాధ్ అంబేద్కర్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.స్వతంత్ర భారత నిర్మాణంలో ఆయన పాత్ర అపారమని సమానత్వం న్యాయం స్వేచ్ఛలకు మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్ లోడి మణికాంత్ బీజేపీ నాయకులు గోరిపెల్లి మల్లారెడ్డి గుర్రం బిక్షపతి లోడి స్వామి నోముల స్వామి కారోబార్ సుదర్శన్ మంగ జానయ్య మేడి జెల్లందర్ గుర్రం మల్లేష్ ఘర్షకోట శ్రీనివాస్ బోలుగుల్ల నరేష్ అంబేద్కర్ సంఘం నాయకులు కొమ్ము రాజు వస్తుపుల పాపయ్య వంగపల్లి స్వామి అర్జున్ ఎల్లేష్ కనుకుంట్ల మచ్చగిరి వస్తుపుల జంగులు మేడి మహేష్ జన్నపాల శేఖర్ మోత్కూర్ కృష్ణ లవకుమార్ మేడి నరేష్ వస్తుపుల శ్రవణ్ మేడి స్వామి మౌర్య ఎస్కె జానీ సంఘపాక విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## లేటెస్ట్...కట్టెల పొయ్యి

శాలిగౌరారం, ఏప్రిల్ 14, (విజన్ ఆంధ్ర) : నల్లగొండ




జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన షేక్ షరీఫ్ పాషా ఐరన్ తో "లేటెస్ట్ కట్టెల పొయ్యి"ని తయారు చేశారు. ఇరాన్, అమెరికా యుద్ధం కారణంగా ఏర్పడిన గ్యాస్ కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో గ్యాస్ కొరత నుండి ప్రజలు బయటపడడం కొరకు తక్కువ ఖర్చులో చిన్న చిన్న కట్టెలను ఉపయోగించి 10 నుండి 20 కేజీల వరకు వంటను చేసే యంత్రాన్ని తనకు వచ్చిన ఆలోచనతో తయారు చేయడం జరిగిందని తెలిపారు. మామూలుగా కట్టెల పొయ్యి ద్వారా పొగ ఎక్కువగా రావడం జరుగుతుంది. కానీ ఈ ఐరన్ పొయ్యి ద్వారా పొగ అనేది బయటికి రాకుండా మంటతోనే కలిసిపోతుందని తెలిపారు.ఇక్కడ గొట్టానికి బదులుగా చార్జింగ్తో తయారుచేసిన ఫ్యాన్ ఉపయోగిస్తారని తెలిపారు.ఐరన్ పొయ్యి, ఫ్యానుతో కలిపి 2800 రూపాయల వరకు ధర ఉంటుందని తెలిపారు.

## అంబేద్కర్ అంటే... అజేయమైన శక్తి



శాలిగౌరారం, ఏప్రిల్ 14, (విజన్ ఆంధ్ర) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్135వ జయంతిని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాస్ చారి, మండల విద్యాధికారి మందుల సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నరసింహ, కందాల సమరం రెడ్డి, అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాటిపాముల జానయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బట్ట శ్రీను, బహుజన సమాజ్ వాద్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు కిరణ్ ,కార్యాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లను సద్వినియోగపరచుకోవాలి



మునుగోడు ఏప్రిల్ 14(విజన్ఆంధ్ర న్యూస్) : మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున రైస్ మిల్లును మంగళవారం రోజున పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డీటీ మాచన రఘునందన్ పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లను సద్వినియోగ పరచుకోవాలని తద్వారా మిల్లుల కు నాణ్యతతో కూడిన ధాన్యం చేరుతుందని స్పష్టం చేశారు, ధాన్యం సేకరణ కేంద్రాల భాద్యులతో మాట్లాడుతూ వడ్ల సేకరణ ఓ యజ్ఞం వంటిదని,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందనిస్పష్టం చేశారు.ధాన్యం లో తేమ, తాలు శాతం విషయం లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి రాంచంద్రపూర్ లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర : మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని వెంకటాపుర్ ,రాంచేంద్రాపూర్ ,అల్లీపూర్ , ఇప్పలపల్లి,బొక్కలోకి పల్లి తో పాటు పలు గ్రామాల్లో భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సభలు, ర్యాలీలు నిర్వహించారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో నడవాలని నాయకులు పిలుపునిచ్చారు. కొన్ని గ్రామాల్లో విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, సర్పంచ్ లు మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రాజేశ్వరి,రాజు,నర్సింహులు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## అంబేద్కర్ ఆశయాలను సాధించాలి..



సూర్యాపేట ఏప్రిల్ 14:(విజన్ ఆంధ్ర) : భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలి అని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. వేల ఏళ్ల సామాజిక అణచివేతను, వ్యవస్థీకృత అసమానతలను తన మేధాశక్తితో సవాలు చేసి, దేశంలో అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అకాడమిక్ కమిటీ మెంబర్ రాపర్తి విరేష్ గౌడ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దండుగుల ఎల్లయ్య గుగులోతు తౌర్య నాయక్, ధర్మయ్య, సైదులు వెంకటరెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ తప్పనిసరి

**- రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాచం శ్రీనివాస్ సూచన**



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14: ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను రిటైర్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ నెల 17వ తేదీ లోపు పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాచం శ్రీనివాస్ సూచించారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లోజరిగినసమావేశంలో మాట్లాడిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాచం శ్రీనివాస్, ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రకాల పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్‌నుసమర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్లతో పాటు బీడీ కార్మికుల పెన్షనర్లు కూడా తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలని తెలిపారు.పెన్షన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారు నిర్దేశించిన గడువు లోపు లైఫ్ సర్టిఫికెట్సమర్పించకపోతే, వారిపెన్షన్నిలిచి పోవచ్చన్నారు. అందువల్ల ఎలాంటి ఇబ్బందులుఎదురుకాకుండా ముందుగానే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఉచిత సేవలను కూడా రిటైర్డ్ ఉద్యోగులుఉపయోగించుకోవాలని, వాటి గురించి అవగాహన పెంచుకోవడం అవసరమని ఆయన పేర్కొన్నారు. అధికారులు ఇచ్చిన గడువును గౌరవిస్తూ, ప్రతి పెన్షనర్ తమ బాధ్యతగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పెన్షర్లు ఏదైనా అవసరం ఉంటే సంప్రదించాలని కోరారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం..



సూర్యాపేట ఏప్రిల్ 14:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం 7వ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్, నాయకులు ముస్తాల కిషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తో పాటు పల్స వెంకన్న, 3 వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన 7వ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్, నాయకులు ముస్తాల కిషన్ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వాతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి, జ్యోతి కరుణాకర్, పిడమర్తి కళ్యాణ్, గ్యార శ్రీను,గౌస్, దైద కృష్ణ, పిట్టల నర్సి, మీసాల వెంకన్న, నిమ్మల వెంకన్న,విష్ణు, వల్దాస్ కిరణ్, బొజ్జ ఉపేందర్, కమల్, సందీప్, రమేష్, పోతరాజు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో న్యాయ సేవాధికారిసంస్థఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 : తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు శ్రీమత. కె. సాయి రమాదేవి, ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జ్ , చైర్ పర్సన్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిద్దిపేట గారి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారిఆధ్వర్యంలోఅంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా బార్ అసోసియేషన్లో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్స్ మరియు అడ్వకేట్బార్ఆసోసియేషన్ సిద్దిపేట్ పాల్గొన్నారు

# సమానత్వం, స్వేచ్ఛ, అంబేద్కర్ చూపిన మార్గం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**



ఖమ్మం అర్బన్, ఏప్రిల్ –14 ( విజన్ ఆంధ్ర ): భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా డా. బీఆర్ అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఆయన విగ్రహానికి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో అంబేద్కర్ కాలనీ పేరు సార్ధకం..

సూర్యాపేట ఏప్రిల్ 14:(విజన్ ఆంధ్ర) : తాను పుట్టి పెరిగిన తన 9వ వార్డు అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నది తన చిరకాల వాంచ అని అది నేటితో సఫలమైందని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో అంబేద్కర్ కాలనీ పేరు సార్థకమైందని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా 9వ వార్డు అంబేద్కర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత, ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్నలతో కలసి ఆవిష్కరించుకొని మాట్లాడారు. 9వ వార్డులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలన్నది తన చిరకాల వాంచ అని అది నేడు నేరవేరిందన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్ష అని నేడు మనం పొందుతున్న రిజర్వేషన్ ఫలాలు ఆయన అందించినవే అన్నారు. ప్రపంచ దేశాలు తిరిగి అన్ని దేశాల రాజ్యాంగాలను పరిశీలించి అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా గొప్ప రాజ్యాంగాన్ని బారతదేశానికి అందించిన మహానుబావుడు అంబేద్కర్ అన్నారు. ఆయన అందించిన రాజ్యాంగంతోనే తాను కౌన్సిలర్ గా మున్సిపల్ చైర్పర్సన్గా సూర్యాపేట పట్టణ ప్రజలకు సేవ చేసే బాగ్యం కలిగిందన్నారు.కౌన్సిలర్ గా గెలిచిన తనకు జనరల్ స్థానంలో చైర్పర్సన్ గా బాధ్యతలు అప్పగించిన అభినవ



అంబేద్కరుడు మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి అన్నారు.అంబేద్కర్ ఆశయాలను సాధిస్తూ ఆయన అడుగుజాడల్లో నడువడమే అంబేద్కర్కు మనమిచ్చే గొప్ప నివాళి అన్నారు.అందరి భాగస్వామ్యంతో 9వ వార్డులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందని సహకరించిన ప్రజాప్రతినిధులకు, వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ ఇందుశ్రీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన కమిటీ అధ్యక్షులు దుబ్బాక సుదర్శన్, ఉపాధ్యక్షులు కొచ్చర్ల శివ, అనుములపు రి నవీన్, దుబ్బాక జానీ, దుబ్బాక రాజు, అనుములపూరి రాంబాబు, కొచ్చర్ల మహేష్, పగడాల క్రాంతి, అనుములపూరి జానకిరాములు, మద్దూరి కుమార్, అనుములపూరి నాగరాజు, నిమ్మ ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబండ్డా వర్గాల జయంతి వేడుకలు

జడ్చర్ల ఏప్రిల్ 14, విజన్ ఆంధ్ర : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సబండ్డా వర్గాల ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.హృదయాల్లో ఉప్పొంగిన గౌరవం, కృతజ్ఞత, గర్వం, గ్రామం నుంచి పట్టణం వరకు వీధి నుంచి విద్యాలయం వరకు ఎక్కడ చూసినా అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలు పూలతో నివాళి అర్పించారు, నీలి జెండాలతో అలరారాయి. ప్రజలు, యువత, మహిళలు, వృద్ధులు వర్గభేదం లేకుండా అందరూ ఒకే భావంతో ఆయనకు ఘన నివాళులర్పించారు. ప్రతి పూలదండలో, ప్రతి నమస్కారంలో ఒక గాఢమైన కృతజ్ఞత దాగి ఉంది. ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ మహనీయతను కొనియాడారు. వారి మాటల్లో స్పష్టంగా వినిపించింది ఒక నిజం అంబేద్కర్ లేకపోతే ఈరోజు మనం ఉన్న స్థానం ఉండేది కాదు." సమాజంలోని అంటరానితనం అనే అంధకారాన్ని చెరిపివేయడానికి ఆయన చేసిన పోరాటం ప్రతి హృదయాన్ని కదిలించింది. కష్టాలు, అవమానాలు ఎదురైనా



వెనుకడుగు వేయని ఆయన సంకల్పం, కోట్లాది మందికి ఆశాకిరణంగా నిలిచింది. రాజ్యాంగం రూపకల్పన ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించి, సమానత్వానికి పునాది వేశారు. "విద్య పొందండిడ సంఘటితమవండిడ పోరాడండిడ" అనే ఆయన పిలుపు నేటికీ ప్రతి యువకుడి రక్తంలో నడుస్తోంది. అంబేద్కర్ ఆశయాలు కేవలం పుస్తకాలలోనే కాకుండా, మన జీవితాల్లో అమలవ్వాలన్నది ప్రతి ఒక్కరి సంకల్పంగా మారింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, "అంబేద్కర్ ఆలోచనలు మనకు మార్గదర్శకండ ఆయన చూపిన దారిలో నడవడం మన బాధ్యత" అని స్పష్టం చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో జరిగిన ఈ జయంతి వేడుకలు కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, ఒక ఉద్యమంగా, ఒక స్ఫూర్తిగా, ఒక సామాజిక సంకల్పంగా నిలిచాయి. అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు తరతరాలకు వెలుగునిచ్చే దీపస్తంభంగా కొనసాగుతూనే ఉంటాయి.

## అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులే సామాన్య ప్రజలకు ఆయుధాలు

**- చేవెళ్ల బిఎస్పి పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర : రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన హక్కులే సామాన్య ప్రజలకు హక్కు ఆయుధాలుగా మారాయని చేవెళ్ల బిఎస్.పి పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్ అన్నారు మంగళవారం మహబూబ్నగర్ పట్టణంలోని నేషనల్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పార్టీ ఆవిర్భావ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగానికి కట్టుబడి పని చేయాల్సి ఉంటుందన్నారు. బిఎస్.పి ఆవిర్భావం సందర్భంగా పార్టీ నాయకత్వం ఆదేశాలను కార్యకర్తలు విధిగా పాటించి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఇతర పార్టీలు ప్రలోబల గురిచేసిన వాటిని పట్టించుకోకుండా పార్టీ కోసం పని చేసే వారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందన్నారు. రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని రానున్న కాలంలో పార్టీకి ఉత్తర ప్రదేశ్ లో ఉన్నటువంటి ఆదరణ ఇక్కడ కూడా వస్తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ చక్రవర్తి ముదిరాజ్ ,సత్యనారాయణ బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య, వివిధ జిల్లాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో నిర్వహిస్తున్న రహదారి భద్రత ఘనంగా నిర్వహించిన రవాణా శాఖ




సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక లో ఏప్రిల్ 13 నుండి 18 వరకునిర్వహించబడుతు రహదారి భద్రత కార్యక్రమం ప్రోగ్రామ్ లో భాగంగా సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్దఘనంగానిర్వహించబడిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలకు హాజరైన ప్రజానికంచే రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. దీనితోపాటు జిల్లాలో రోజురోజుకీ పెరుగుతున్నా రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించే కరపత్రాలు పంపిణీచేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీమతి కె హైమావతి గారు, అడిషనల్ కలెక్టర్ హమీద్ గారు సిద్దిపేట సి పి రష్మీ పెరుమాళ్ గారు, సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారులు అయిన పీ శంకర్ నారాయణ మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్ట గారు , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్ నజీర్ గారు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి గారు జూనియర్ అసిస్టెంట్ జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్స్ రవీందర్, విక్టోరియా, మరియు జయలక్ష్మి హోంగార్డ్స్ అష్రాఫ్ రామేశ్వరులు పాల్గొన్నారు

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

**- రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

**- రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,**

**- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

హనుమకొం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర ): భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ అందరివారని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండీ రియాజ్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.జయంతి సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా లిసిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూలి, అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులను కల్పించారని అన్నారు. ప్రపంచంలోనే అద్భుతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. సమసమాజ నిర్మాణం, స్వేచ్ఛ, సమానత్వం లక్ష్యాలుగా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, విద్యకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, అంబేద్కర్ గారు ఏక వర్గానికి



చెందినవారు కాదని, అందరి వాడని అన్నారు. మహిళలకు ఓటు హక్కు, విద్యా అవకాశాలు, సమాన హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని సమయం, ప్రసూతి సెలవులు, లేబర్ చట్టాలు వంటి అనేక హక్కులు అంబేద్కర్ గారి కృషి ఫలితమని చెప్పారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి శక్తివంతమైన ఆయుధమని, ప్రజాస్వామ్యంలో దానిని వినియోగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండీ రియాజ్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయానికి రాజ్యాంగం బలమైన పునాది వేసిందన్నారు. రిజర్వేషన్లు అనేవి కోల్పోయిన హక్కులను తిరిగి పొందేందుకు కల్పించిన అవకాశమని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని, అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా పెంచాలని సూచించారు.మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, అంబేద్కర్ మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం విలువలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి అనేక పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. జీడబ్ల్యూఎంసీలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, దేశ ఐక్యతకు రాజ్యాంగమే బలమైన ఆధారం అని అన్నారు. వివిధ మతాలు, కులాలు ఉన్నప్పటికీ దేశం ఏకత్వంతో ఉండటానికి రాజ్యాంగమే కారణమని తెలిపారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధనలో అంబేద్కర్ గారి పాత్ర విశిష్టమని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి గొప్ప హక్కు అని, ప్రజాస్వామ్యాన్ని బలపర్చేందుకు దానిని తప్పనిసరిగా వినియోగించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం హక్కులతో పాటు బాధ్యతలను కూడా ఇస్తుందని, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి.రియాజ్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డీఆర్‌డీవో మేన శ్రీను, మెప్మా పీడీ జోనా, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, డీడబ్ల్యూవో విశ్వజ, హౌసింగ్ పీడీ సిద్ధార్థ నాయక్, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ బండారి సురేందర్, నాయకులు మంద కుమార్, పుట్ట రవి, అంకెశ్వరపు రామచంద్రరావు, చుంచు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.